www.vishalabharati.com
epaper:vishalabharati.com


సోమవారం, 22.04.2023
హైదరాబాద్
సంపుటి: 2, సంచిక: 190

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

## జహీరాబాద్ కు అమిత్ షా

### ఈనెల 25న రాక - బాన్సువాడలో బహిరంగ సభ



విశాలభారతి,స్టేట్ బ్యూరో : కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తెలంగాణ పర్యటన ఖరారైంది. ఈనెల 25న ఉదయం 11 గంటలకు జహీరాబాద్ పార్లమెంటులో ఆయన పర్యటించనున్నారు. ఆ లోక్ సభ నియోజకవర్గం పరిధిలో బాన్సువాడ లో బహిరంగ సభ జరగనుంది. కాగా దీనికి సంబంధించిన ఏర్పాట్లపై రాష్ట్ర నాయకత్వం ఫోకస్ పెడుతోంది. ఈ బహిరంగ సభలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర పర్యాటక సాంస్కృతిక ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే లక్ష్మణ్, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ఇంచార్జ్ అభయ్ పాటిల్, జహీరాబాద్ బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి బీబీ పాటిల్ పాల్గొంటారు.



## ఏం చేసినా భయపడం

- రాంచీలో ఇండియా కూటమి మెగా ర్యాలీ
- ఇండియా కూటమి ఫుల్ స్ట్రాంగ్, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే
- రాజ్యాంగం మారిస్తే బీజేపీ పని అంతే, ఆర్జేడీ అగ్రనేత తేజస్వీ యాదవ్
- కేజ్రీవాల్ చంపేందుకు కుట్ర : సునీతా కేజ్రీవాల్

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:**

కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా తమ కూటమి పోరాడుతోందని ఇండియా కూటమి నేతలు పునరుద్ఘాటించారు. ఝార్ఖండ్‌లోని రాంచీలో జరిగిన ఇండియా మెగా ర్యాలీలో పాల్గొన్న నేతలు, నియంతృత్వానికి వ్యతిరేకంగా పోరాడి విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. అక్రమంగా తమ నేతలను అరెస్టు చేశారని కూటమిని భయపెట్టాలని ఎవరూ ఎంత ప్రయత్నించినా, తాము భయపడమని స్పష్టం చేశారు. తమ కూటమి శక్తి బలంగా ఉందని, ప్రధాని నరేంద్ర మోదీ అయినా, బీజేపీకు చెందిన ఎవరైనా తమ కూటమిని విచ్ఛిన్నం చేయలేరన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా ఇండియా కూటమి ఝార్ఖండ్‌లోని రాంచీలో మెగా ర్యాలీ నిర్వహించింది. ఉలుగులన్ న్యాయ్ మహార్యాలీ పేరుతో ఝార్ఖండ్ ముక్తి మోర్చా JMM ఆధ్వర్యంలో దీన్ని నిర్వహించారు. తమ నేతలను అక్రమంగా అరెస్టు చేశారని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే ఆరోపించారు. ఝార్ఖండ్‌లో ఇండియా కూటమి బయటకు వచ్చేందుకు ఒప్పుకోనందుకే హేమంత్ సోరెన్‌ను అరెస్టు చేశారని మండిపడ్డారు. తమ కూటమి విచ్ఛిన్నం చేయడానికి ఎవరూ ఎంత ప్రయత్నించినా విడగొట్టలేరన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో మిగతా 2లో

## కేసీఆర్.. రేవంత్ ఒక్కటే



- డబ్బులు పంచలేదని రేవంత్ ప్రమాణం చేస్తారా?
- వెంకట్రామిరెడ్డి మీద చర్యలు ఎందుకు లేవు
- కాంగ్రెస్ తో బీఆర్ఎస్ కు సంబంధాలు
- పక్కనున్నోళ్లే రేవంత్ కుర్చీ లాక్కుంటారు
- మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు

వివరాలు 3లో



# నాతో పాటు సీఎం అర్హత కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికే ఉంది

- భువనగిరిలో మూడు లక్షల మెజార్టీ రావాలి
- కాంగ్రెస్ కి భువనగిరి కంచుకోట
- ఆగష్టు 15లోపు రెండు లక్షల రుణమాఫీ
- కోమటిరెడ్డి బ్రదర్స్ నిబద్ధత గల లీడర్స్
- ఆంధ్రోళ్ల దగ్గర వసూళ్లకు పాల్పడ్డ కేసీఆర్
- గడీలో సారాపోసిన వ్యక్తి జగదీశ్ రెడ్డి
- రుణ మాఫీ చేసి తీరుతాం
- భువనగిరి సభలో సీఎం రేవంత్ రెడ్డి
- ప్రభుత్వాన్ని ముట్టుకుంటే మసైపోతారు
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
- చామలని గెలిపించే బాధ్యత నాదే
- కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

భువనగిరి ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ హైదరాబాద్‌లోని ఆంధ్రా వాళ్లను బెదిరించి లక్షలు వసూలు చేశారని ఆరోపించారు. తెలంగాణ సాధన కోసం మంత్రి పదవికి రాజీనామా చేసిన ఘనత కోమటిరెడ్డి వెంకట రెడ్డిదే అని కొనియాడారు. 2009లో ఢిల్లీ దద్దరిల్లేలా తెలంగాణ నినాదాన్ని వినిపించి, పార్లమెంట్ స్తంభింపచేసి, 2014లో తెలంగాణ రాష్ట్రాన్ని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సాధించారని అన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్ నిబద్ధత గల కాంగ్రెస్ సైనికులని సీఎం అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ రాజీనామా డ్రామాలో ఉపఎన్నికలు తీసుకువచ్చి, హైదరాబాద్‌లో ఉన్న ఆంధ్రవాళ్లను బెదిరించి డబ్బులు వసూలు చేశారని ఆరోపించారు. దొరవారి గడిలో సారాపోసిన వ్యక్తి జగదీష్ రెడ్డి అని విమర్శించారు. నాతో పాటు ఎవరికైనా ముఖ్యమంత్రి అర్హత ఉందంటే అది కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికే అని రేవంత్ రెడ్డి అన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్ నాకు కుడి, ఎడమ భుజాలని అన్నారు. వీరిద్దరు కాంగ్రెస్ పార్టీకి డబుల్ ఇంజన్లు అని అభివర్ణించారు. పార్టీ నిర్ణయంతో తనకు ముఖ్యమంత్రి పదవి వచ్చిందని, ఈ పదవిని బాధ్యతగా చూశానని, అహంకారంతో వ్యహరించలేదని అన్నారు. పేదవాడి సంక్షేమం కోసం, తెలంగాణను అభివృద్ధి చేసేందుకు అహర్నిశలు పనిచేస్తున్నానని చెప్పారు. ముఖ్యమంత్రి కాకముందు తను కార్యకర్తలు ఎలా కలిశారో, సీఎం అయిన తర్వాత కూడా కాంగ్రెస్ కార్యకర్తలు కలుస్తున్నారని చెప్పారు. కమ్యూనిస్ట్ పార్టీ నాయకులను, నేతలను కేసీఆర్ ఏనాడు గౌరవించలేదని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం ఇండియా కూటమి అధికారంలోకి రావాలని, రాహుల్ ప్రధాని కావాలని అన్నారు. కాంగ్రెస్‌ని ఎందుకు ఓడించాలో సీఎం కేసీఆర్ చెప్పాలని ప్రశ్నించారు. సంక్షేమంలో దూసుకుపోతుంటే, కేసీఆర్ మాత్రం ప్రభుత్వం కూలుతుందని శాపనార్థాలు పెడుతున్నారని మండిపడ్డారు. నరేంద్రమోడీ దెబ్బకు ప్రజస్వామ్య వ్యవస్థలు కుప్పకూలుతున్నాయని, ఈడీ, ఐటీ, సీబీఐని వాడుకుని దేశాన్ని ఆక్రమించుకోవాలని అనుకుంటున్నారని ఆరోపించారు. మోడీకి కేసీఆర్ అన్ని విషయాల్లో మద్దతు ఇచ్చారని అన్నారు. బీఆర్ఎస్, బీజేపీని బొందపెట్టాలని ప్రజలను కోరారు. మా జోలికి వస్తే కోమటిరెడ్డి బ్రదర్స్ బొందపెడతారని రేవంత్ రెడ్డి హెచ్చరించారు. తెలంగాణ ఏర్పాటును ప్రధాని మోడీ తప్పుపట్టారని, బీజేపీకి ఓటు అడిగే అర్హత లేదని అన్నారు.

### ప్రభుత్వాన్ని ముట్టుకుంటే మసైపోతారు

### మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ముట్టుకుంటే కేసీఆర్, కేటీఆర్ సహా ఎవరైనా మాడి మసైపోతారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. నల్లగొండ ఎంపీ స్థానాన్ని ఐదు లక్షలు, భువనగిరి స్థానాన్ని నాలుగు లక్షల మెజార్టీతో కాంగ్రెస్ గెలుచుకోవడం ఖాయమన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనతో ఉమ్మడి జిల్లా సమస్యలకు నెలవుగా మారిందన్నారు. బీజేపీ కేంద్రంలో పదేళ్లు అధికారంలో ఉండి రాష్ట్రానికి, ఉమ్మడి జిల్లాకు చేసిందేమీ లేదని, మిగతా 2లో

## మంత్రి హరీష్ రావు చిట్టా బయటకు తీస్తా

- ఆయనను జైలుకు పంపుతాం
- మల్లన్న సాగర్ కుంభకోణంలో
- బినామీల పేర్లతో పాస్ బుక్ లు సృష్టించాడు
- హైదరాబాద్ లో కాంగ్రెస్ గెలవకపోవడం బాధగా ఉంది
- మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ రావు



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

తెలంగాణ మాజీ మంత్రి హరీష్ రావుపై మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు ఫైర్ అయ్యారు. హరీష్ రావు సహా మరికొందరు బీఆర్ఎస్ నేతలు తాము ఇంకా అధికారంలోనే ఉన్నామన్న భ్రమలో ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారంటూ సెటైర్లు వేశారు. లోక్‌సభ ఎన్నికలు ముగిసిన తర్వాత మాజీ మంత్రి హరీష్ రావు చేసిన అక్రమాల చిట్టా విప్పుతామన్నారు. మల్లన్న సాగర్ కుంభకోణంలో బినామీల పేర్లతో పాస్ బుక్ లు సృష్టించి మిగతా 2లో

## బీజాపూర్‌లో ఎన్‌కౌంటర్

- ఎన్‌కౌంటర్‌లో ఒక మావోయిస్టు మృతి
- నమ్మకద్రోహానికి కాంకేర్ లో పీఎల్‌జీఏ సభ్యులు వీరమరణం
- నరమేధానికి ఛత్తీస్‌గఢ్‌లోని ప్రతి బీజేపీ నేతా జవాబుదారీ
- ప్రజా కోర్టులో వారికి శిక్ష తప్పదు
- ఉత్తర్ బస్తర్ జోనల్ కమిటీ బ్యూరో మంగ్లీ లేఖ



వివరాలు 2లో

# నాతో పాటు సీఎం అర్హత వెంకట్ రెడ్డికి ఉంది





**మొదటిపేజీ తరువాయి**

ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి కేంద్రమంత్రిగా ఉన్నా, నిధులు తేలేని దద్దమ్మ అని విమర్శించారు. తాను ఎంపీగా ఐదేళ్లపాటు పోరాడటంతో కేంద్రం ఎయిమ్స్‌కు రూ.1150కోట్లు మంజూరు చేసిందన్నారు. ఉమ్మడి జిల్లాలో జాతీయ రహదారులను మంజూరు చేయించానన్నారు.

### చామలని గెలిపించే బాధ్యత నాదే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అన్నదమ్ములిద్దరం చెరో భుజంగా ఉన్నామన్నారు. రేవంత్ రెడ్డికి కోమటిరెడ్డి సోదరులు తోడైతే ఎవరూ తట్టుకోలేరని పేర్కొన్నారు. రాష్ట్రంలో అసలైన ఆట ఇప్పుడే మొదలైందని, మరో 20 ఏళ్ల పాటు కాంగ్రెస్ అధికారంలో ఉంటుందన్నారు. భువనగిరి పార్లమెంట్ సీటును గెలిపించి సీఎం రేవంత్ రెడ్డికి బహుమతిగా ఇస్తామని ప్రకటించారు. భువనగిరిలో చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించే బాధ్యత తనదేనని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రకటించారు.

### భారీ జనసందోహం.. ట్రాఫిక్ మళ్లింపు

సీఎం రేవంత్‌రెడ్డి రోడ్‌షో, కార్నర్ మీటింగ్‌తో భువనగిరిలో భారీ జన సందోహం నెలకొన్నది. పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ల నుంచి జన సమీకరణ చేయడంతో పాటు సీఎంను చూసేందుకు, ఆయన ప్రసంగాన్ని వినేందుకు స్థానికులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో భువనగిరి జనసంద్రమైంది. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వాహనాలను పట్టణ శివారు ప్రాంతాల్లోనే పోలీసులు నిలిపివేశారు. దీంతో వారందరూ కాంగ్రెస్ జెండాలను ప్రదర్శిస్తూ నినాదాలు చేస్తూ పట్టణంలోకి చేరారు. అలాగే ట్రాఫిక్‌ను పోలీసులు బైపాస్ రోడ్డుకు మళ్లించినా ఇక్కట్లు తప్పలేదు. ఇదే అదనుగా జేబుదొంగలు చేతివాటం చూపడంతో పలువురి జేబులకు చిల్లులు పడ్డాయి. డీసీపీ ఎం.రాజేష్‌చంద్ర ఆధ్వర్యంలో పోలీసుల బందోబస్తు కొనసాగింది. సీఎం రోడ్‌షోను విజయవంతం చేసిన పార్టీ శ్రేణులకు, ప్రజలకు ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, మునిసిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు కృతజ్ఞతలు తెలిపారు.

# రాష్ట్రానికి వర్ష సూచన

- రాబోయే 4 రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షా లు
- పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్
- హైదరాబాద్ వాతావరణ కేంద్రం



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

తెలుగు రాష్ట్రాల్లో భానుడు ఉగ్రరూపం దాలుస్తోన్న క్రమంలో వాతావరణ శాఖ తాజాగా చల్లని కబురు అందించింది. తెలంగాణవ్యాప్తంగా శనివారం కొన్ని జిల్లాల్లో ఓ మోస్తరు వర్షాలు కురిశాయి. అటు, భాగ్యనగరంలోనూ ఉదయం నుంచి వర్షం కురవగా చల్లని వాతావరణంతో నగరవాసులు ఉపశమనం పొందారు. ఇక, రాబోయే 4 రోజులు తెలంగాణలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తున్నారు. ఆదివారం నుంచి సోమవారం వరకూ ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, సూర్యాపేట, నల్గొండ, వరంగల్, హన్మకొండ, జనగాం, భువనగిరి, హైదరాబాద్, రంగారెడ్డి, సిద్దిపేట, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు.

సోమవారం నుంచి మంగళవారం వరకూ ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, వరంగల్, హన్మకొండ, సిద్దిపేట, జనగాం, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, సంగారెడ్డిలో వానలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇక మంగళవారం నుంచి బుధవారం వరకూ ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, భూపాలపల్లి, కరీంనగర్, పెద్దపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట జిల్లాల్లో వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని చెప్పారు. అటు, బుధవారం నుంచి గురువారం వరకూ ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్ తో పాటు పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్నారు. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు.



# పశ్చిమబెంగాల్ లోనూ సీఏఏ అమలు చేస్తాం

## మంత్రి రాజ్ నాథ్ రెడ్డి

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:**

బీజేపీ ఇచ్చిన ఎన్నికల హామీలను నెరవేరుస్తుందని, పశ్చిమ బెంగాల్‌లో సీఏఏ అమలును ఎవరూ ఆపలేరని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. పశ్చిమ బెంగాల్ మాల్దా ఉత్తర నియోజకవర్గ బీజేపీ లోక్‌సభ అభ్యర్థి ఖగెన్ ముర్ముకు మద్దతుగా ఎన్నికల ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్ నాథ్ సింగ్ మాట్లాడుతూ.. పౌరసత్వ (సవరణ) చట్టం 2019 పౌరసత్వాన్ని రద్దు చేసేందుకు ఉద్దేశించినది కాదని, మతపరమైన ప్రాతిపదికన పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్ నిర్వాసితులకు భారత పౌరసత్వం మంజూరు చేసే చట్టమని అన్నారు. కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్ లేదా లెఫ్ట్ పార్టీలు ఎన్నికల సమయంలో వాగ్దానాలు చేస్తుంటాయి. వాటిని నెరవేర్చలేదు. కానీ బీజేపీ తన వాగ్దానాలను నెరవేరుస్తుంది. పశ్చిమ బెంగాల్‌లో సీఏఏని అమలును ఎవరూ ఆపలేరని స్పష్టం చేశారు. తన రాష్ట్రంలో సీఏఏను అనుమతించబోమని సీఎం మమతా బెనర్జీ చెబుతున్నారని, రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టేందుకు ఎందుకు ప్రయత్నిస్తున్నారని రాజ్ నాథ్ సింగ్ ప్రశ్నించారు. టీఎంసీ అధికారంలోకి వచ్చిన తర్వాత బెంగాల్‌లో దోపిడీదారులు, నేరస్తులు, అవినీతిపరులు మాత్రమే అభివృద్ధి చెందారని ఆయన ఆరోపించారు. కేంద్ర సంక్షేమ పథకాల ప్రయోజనాలను రాష్ట్ర ప్రభుత్వం నిరాకరిస్తున్నదని బీజేపీ సీనియర్ నేత రాజ్‌నాథ్ సింగ్ ఆరోపించారు.

# ఏం చేసినా భయపడం




**మొదటిపేజీ తరువాయి**

500, 400సీట్లు గెలుస్తామని బీజేపీ నేతలు చెబుతూనే ఉన్నారు. కానీ ఈసారి కూటమి 'శక్తి' ఎంత బలంగా ఉందంటే అది ప్రధాని మోదీ అయినా, బీజేపీకి చెందిన ఎవరైనా విపక్ష కూటమి శక్తిని విచ్ఛిన్నం చేయలేరు. మేం అంత బలంగా ఉన్నాం. మమ్మల్ని భయపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. హేమంత్ సోరెన్‌ను జైలుకు పంపి భయపెట్టాలని చూస్తే మేం భయపడమని మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. బీజేపీ నేతలు పదే పదే రాజ్యాంగాన్ని మారుస్తామని అంటున్నారు. ఇది బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఎవరో బాబా రాసినది కాదు. బిహార్‌లో కూడా వారి (బీజేపీ) మంత్రులు రాజ్యాంగాన్ని మారుస్తామని చెబుతున్నారు. మాట్లాడేముందు ఒకసారి ఆలోచించండి. రాజ్యాంగాన్ని మార్చాలని ఆలోచిస్తే దేశ ప్రజలు మిమ్మల్ని అంతం చేస్తారని ఆర్జేడీ అగ్రనేత తేజస్వీ యాదవ్ అన్నారు.

### కేజ్రీవాల్ చంపేందుకు కుట్ర : సునీతా కేజ్రీవాల్

ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ భార్య సునీతా కేజ్రీవాల్ బీజేపీపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. తన భర్తను తీహార్ జైలులో అంతమొందించేందుకు కాషాయ పాలకులు కుట్ర పన్నారని ఆమె ఆదివారం సంచలన వ్యాక్యలు చేశారు. ఆప్ చీఫ్ తీసుకునే భోజనాన్ని అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారని అన్నారు. కేజ్రీవాల్ తీసుకునే ఆహారాన్ని పసిగట్టేందుకు కెమెరాలను ఏర్పాటు చేశారని ఢిల్లీ సీఎం కదలికలను అధికారులు పసిగడుతున్నారని ఆమె ఆరోపించారు. కేజ్రీవాల్ తీసుకునే ఆహారాన్ని పర్యవేక్షిస్తున్నారని, ఇది సిగ్గుచేటని ఆమె వ్యాఖ్యానించారు. మధుమేహంతో బాధపడుతూ 12 ఏండ్ల నుంచి రోజూ ఇన్సులిన్ తీసుకుంటున్న కేజ్రీవాల్‌కు జైల్‌లో ఇన్సులిన్‌ను నిరాకరిస్తున్నారని ఆరోపించారు. ఢిల్లీ సీఎం, జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్‌లను తప్పు చేశారని తేలకుండానే వారిని జైల్లో పెట్టడం నియంతృత్వాన్ని తలపిస్తోందని సునీతా కేజ్రీవాల్ విమర్శించారు. తన భర్త చేసిన తప్పేమిటని ఆమె నిలదీశారు.మెరుగైన విద్యా, వైద్య సౌకర్యాలు సమకూర్చడమే ఆయన చేసిన తప్పా అని సునీతా కేజ్రీవాల్ ప్రశ్నించారు. ఢిల్లీ ప్రజల కోసం కేజ్రీవాల్ తన జీవితాన్ని పణంగా పెట్టారని, ఐఐటీ గ్రాడ్యుయేట్ అయిన కేజ్రీవాల్ తలుచుకుంటే విదేశాలకు వెళ్లారని, కానీ ఆయన దేశభక్తికే మొగ్గు చూపారని చెప్పారు

### కేజ్రీ, హేమంత్కు కుర్చీలు

జైల్లో ఉన్న దిల్లీ సీఎం కేజ్రీవాల్, ఝార్ఖండ్ మాజీ సీఎం హేమంత్ సోరెన్‌ల కోసం సభా వేదికపై ప్రత్యేకంగా ఖాళీ కుర్చీలు ఉంచారు. వేదిక బయట ఈ ఇద్దరు నాయకుల భారీ కటౌట్‌లను ఏర్పాటు చేశారు. కార్యకర్తలు వీరికి మద్దతుగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

# జూన్ 9న ప్రధాని రాహుల్ గాంధీ

- ఎంపి ఎన్నికలు దేశ దశ, దిశను నిర్ణయిస్తాయి
- బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులకు డిపాజిట్లు దక్కవు
- 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరుతారు
- కాంగ్రెస్ కి సీపీఐ పార్టీ మద్దతు హర్షణీయం
- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

ఇండియా కూటమిలో రాహుల్ గాంధీ జూన్ 9న ప్రధానిగా ఎన్నిక కాబోతున్నాడని నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలు దేశ దశ, దిశను నిర్ణయిస్తాయని నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఎంపీ ఎన్నికల తరువాత బీఆర్‌ఎస్‌కు చెందిన 25 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరబోతున్నట్లు ఆయన పేర్కొన్నారు. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో నిర్వహించిన కాంగ్రెస్ లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నల్గొండ ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డికి దేశంలోనే అత్యధిక మెజార్టీ వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. బీఆర్‌ఎస్, బీజేపీ ఎంపీ అభ్యర్థులకు డిపాజిట్లు దక్కవని ఆయన దుయ్యబట్టారు. కేంద్రంలో మరొకసారి బీజేపీ అధికారంలోకి వస్తే దేశం ప్రమాదంలో పడుతుందని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు. రాష్ట్రంలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సీపీఐ పార్టీ మద్దతు తెలపడం హర్షించదగిన విషయమని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ స్థానాల్లో విజయం సాధించడం ఖాయమని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. హుజూర్‌నగర్‌లో చిన్నస్థాయి కార్యకర్తల సమావేశానికి ఇంతపెద్ద సంఖ్యలో జనం రావడం, కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలకున్న ఆధరాభిమానాలను సూచిస్తాయని మంత్రి తెలిపారు.



**భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కాంగ్రెస్ చామల కిరణ్ కుమార్ రెడ్డి నామినేషన్ సందర్భంగా తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి చామలను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.**

# గుజరాత్ సీల్డ్ కవర్ సీఎం మోదీ

## అద్వానీ రథయాత్ర చేయకుంటే దేశానికి మోదీ ఎవరో తెలీదు

## కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

రాహుల్ గాంధీ చరిత్ర, రాజకీయం మీద బీజేపీ నేతలు అతిగా మాట్లాడుతున్నారని కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి మండిపడ్డారు. బీజేపీ నాయకులకు తానొకటి స్పష్టంగా చెబుతున్నానని, దేశ రాజకీయాలు రాహుల్ గాంధీ, మోదీ చుట్టే తిరుగుతున్నాయన్నారు. రాహుల్ గాంధీకి, మోదీకి చాలా వ్యత్యాసం ఉందని ఆయన పేర్కొన్నారు. అద్వానీ రథయాత్రకు ముందు దేశానికి, గుజరాత్‌కు మోదీ ఎవరో కూడా తెలియదన్నారు. అద్వానీ రథయాత్ర పూర్తయ్యాక గుజరాత్ ఎన్నికల్లో బీజేపీ ఎమ్మెల్యేగా మోదీ గెలిచిన తర్వాత, సీల్డ్ కవర్‌లో మోదీని సీఎంగా ప్రకటించినట్లు జగ్గారెడ్డి పేర్కొన్నారు. మోదీ సీల్డ్ కవర్ గుజరాత్ సీఎం అని ఆయన ఎద్దేవా చేశారు. బీజేపీ నేతలు మోదీ సీల్డ్ కవర్ సీఎం కాదని చెప్పగలరా? అంటూ సవాల్ విసిరారు. రాహుల్ గాంధీ అనేక రాష్ట్రాల సీఎంలను




లేదని జగ్గారెడ్డి పేర్కొన్నారు. కిషన్ రెడ్డి, ఈటల, బండి సంజయ్లు రాజకీయంగా బతకాలి అంటే జై శ్రీరామ్ అనకతప్పదని ఆయన స్పష్టం చేశారు. రామాలయ నిర్మాణంతో దేశంలో సమస్యలు పోయాయా అని జగ్గారెడ్డి ప్రశ్నించారు. గుళ్లు కడితే ఉద్యోగాలు వస్తాయా? యువత ఆలోచించాలని పిలుపునిచ్చారు.

# మంత్రి హరీష్ రావు చిట్టా బయటకు తీస్తా

**మొదటిపేజీ తరువాయి**

మాజీ మంత్రి హరీష్ రావు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ఆరోపించారు.

తూముకుంట మున్సిపల్ పరిధిలోని అంతాయిపల్లి గ్రామంలో జరగబోయే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభా స్థలాన్ని స్థానిక మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ వజ్రష్ యాదవ్ తో కలిసి మైనంపల్లి హన్మంతరావు ఆదివారం పరిశీలించారు. అనంతరం మైనంపల్లి మీడియాతో మాట్లాడుతూ.. గ్రేటర్ హైదరాబాద్ లో కాంగ్రెస్ గెలవకపోవడం బాధగా ఉందన్నారు. మంచి చేస్తారని నమ్మి ప్రజలు బీఆర్ఎస్ కు ఓటువేసి మోసపోయారని చెప్పారు.

### బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రజల్లోకి రావడం లేదు

అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నియోజకవర్గంలో తిరగడమే మనేశారని విమర్శించారు. మల్కాజ్ గిరి ఎంపీగా పోటీ చేస్తున్న ఒక మహిళను ఢిల్లీకి పంపించాలని నియోజకవర్గ ప్రజలను కోరారు. ఎంపీగా గెలిపిస్తే అభివృద్ధి పూర్తి బాధ్యత తానే తీసుకుంటా అన్నారు. ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థిని ఎంపీగా గెలిపించుకుంటే అభివృద్ధి చేసి చూపిస్తామని సీఎం రేవంత్ రెడ్డి మాట ఇచ్చారని గుర్తుచేశారు. దళిత బంధు పథకం అందరికి ఇస్తామని చెప్పి, బీఆర్ఎస్ మనుషులకే డబ్బులు ఇచ్చి అందరికీ ఇచ్చామని గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు. ఊరుకు ఒక్క దళిత బంధు కూడా ఇవ్వలేదని చెప్పారు. సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చిన తరువాత టీఆర్ఎస్ పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేస్తానని చెప్పి మాజీ సీఎం కేసీఆర్ మోసం చేశారని మైనంపల్లి హనుమంతరావు పేర్కొన్నారు.

### సీఎం రేవంత్‌ను గతంలో ఇబ్బంది పెట్టింది బీఆర్ఎస్

టీఆర్ఎస్ అధికారంలో ఉన్నపుడు ప్రస్తుత తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని చాలా ఇబ్బంది పెట్టారన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు 24 మంది టచ్ లో ఉన్నారని బీఆర్ఎస్ నేతలు దొంగ మాటలు చెపుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు విషయం ఏంటంటే లోక్ సభ ఎన్నికల తరువాత ఖాళీ అయ్యేది బీఆర్ఎస్ పార్టీ అని ఎద్దేవా చేశారు. అన్ని మతాలను గౌరవించే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, ఈ ఎన్నికల్లో 15 ఎంపీ సీట్లు గెలువబోతున్నమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నేత నక్క ప్రభాకర్ గౌడ్, కౌన్సిలర్ మధుసూదన్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ బలేశ్, తుముకుంట మున్సిపాలిటీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బీజాపూర్‌లో ఎన్‌కౌంటర్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

ఛత్తీస్‌గఢ్‌లో వరుస ఎన్‌కౌంటర్లు జరుగుతున్నాయి. ఇటీవల కాంకేర్ జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో 29 మంది మరణించగా, తాజాగా బీజాపూర్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఒకరు చనిపోయారు. ఆదివారం ఉదయం బీజాపూర్ జిల్లాలోని కేస్కుతుల్ అడవుల్లో మావోయిస్టులకు పోలీసులకు మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. దీంతో ఓ మావోయిస్టు మరణించాడని అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతున్నదని చెప్పారు. ఈ నెల 16న కాంకేర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత శంకర్‌రావు సహా 29 మంది మరణించిన విషయం తెలిసిందే. అయితే ఈ ఘటనపై ఆ పార్టీ ఉత్తర్ బస్తర్ జోనల్ కమిటీ బ్యూరో మంగ్లీ పేరుతో మూడు పేజీల లేఖ విడుదలైంది. ఈ ఎన్‌కౌంటర్ పూర్తిగా అమానవీ



యమైనదని, నమ్మకద్రోహానికి తమ పార్టీ పీఎల్‌జీఏ సభ్యులు వీరమరణం పొందారని మావోయిస్టు పార్టీ పేర్కొన్నది. తమ పార్టీ గురించి పూర్తి వివరాలు తెలిసిన వాళ్ల నుంచి సమాచారం తెలుసుకొన్న భద్రతా దళాలు ఆ ప్రాంతాన్ని నాలుగు వైపుల నుంచి చుట్టుముట్టి దాడి చేశాయని తెలిపింది. కాల్పుల్లో 12 మంది బుల్లెట్ గాయాలతో మృతిచెందారని, మిగతా 17 మందిని పోలీస్ బలగాలు పలు విధాలుగా హింసించి, తుపాకులతో కాల్చి హతమార్చారని ఆరోపించింది. ఆదివాసీ సీఎం అయిన విష్ణు దేవ్ సాయి ఆదేశాలతోనే ఆదివాసీలు మరణించారని, ఈ నరమేధానికి ఛత్తీస్‌గఢ్‌లోని ప్రతి బీజేపీ నేతా జవాబుదారీనని పేర్కొన్నది. ప్రజా కోర్టులో వారికి తప్పక శిక్ష పడుతుందని హెచ్చరించింది. కాంకేర్ ఎన్‌కౌంటర్ ఘటనపై ప్రజా సంఘాలు నోరు విప్పాలని మావోయిస్టు పార్టీ తమ లేఖలో కోరింది. ఎన్‌కౌంటర్‌లో మరణించిన మావోయిస్టులకు నివాళిగా ఈ నెల 25వ తేదీన నారాయణ్‌పూర్, కాంకేర్, మాన్‌పూర్‌మోహ్లా జిల్లాల బంద్‌కు పిలుపునిస్తున్నట్లు ప్రకటించింది.



## ఘనంగా ముగిసిన టెక్నోస్మానియా సంబరాలు

- విజేతలకు బహుమతులు ప్రధానం

**సికింద్రాబాద్ ,విశాలభారతి:** ఉస్మానియా యూనివర్సిటీ లోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ లో జరుగుతున్న జాతీయ స్థాయి టెక్నో కల్చరల్ ఫెస్ట్ టెక్నోస్మానియ2024 లో మూడో రోజు డిపార్ట్మెంట్ ఆఫ్ ఫార్మసీ ఆధ్వర్యంలో టెక్నో ఫార్మా 2024 ను, హోటల్ మేనేజ్మెంట్ అధ్వర్యంలో టెక్నో హాస్పిటాలిటీ 2024 ను నిర్వచించారు.టెక్నో ఫార్మాలో యూరో మెడికేర్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ ఎం. డి. రాజమౌళి ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ గ్రీన్ ఫార్మా అనే అంశం పై మాట్లాడారు.టెక్నో హాస్పిటాలిటీ లో ప్రిన్సిపాల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్ అండ్ కేటరింగ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ సంజయ్ ఠాకూర్ రీసెంట్ ఇన్నోవేషన్స్ ఇన్ ప్రాసెస్ ఇంజినీరింగ్ అండ్ అండ్ న్యూట్రిషన్ ఆఫ్ ఫుడ్ అనే అంశం పై మాట్లాడారు.వివిధ విభాగాల ఆధ్వర్యంలో సమాంతరంగా ఒకే సారి డిబేట్, క్విజ్, దాండియా లాంటి కార్యమాలు నిర్వచించారు. సాయంత్రం ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యమానికి ముఖ్య అతిథిగా ఓఎస్డీ ప్రో. రెడ్య నాయక్ ముఖ్య అతిథి గా హాజరైనారు.చైల్డ్ మూవీ ఆర్టిస్ట్ అహన పాల్గోన్నారు. ఈ మూడు రోజులుగా నిర్వహించిన వివిధ రకాల పోటీల లో విజేతలు గా నిలిచిన విద్యార్థులకు సర్టిఫికేట్లు అందజేశారు.తరువాత విద్యార్థులు డిజె డాన్సులతో టెక్నోస్మానీయా ను అంబరాన్ని తాకే లా హోరెత్తించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రో. చింత సాయిలు, కన్వీనర్ ప్రో. ఎస్.శ్రీను నాయక్, వైస్ ప్రిన్సిపాల్ ప్రో. వి. రమేష్ కుమార్, హెడ్ డిపార్టుమెంట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ ప్రో. వి.వి.బసవరావు,ప్రో. బి. రాజం , ఫ్యాకల్టీ కోఆర్డినేటర్స్ డా. ఎ. పరశురామ్,డా. బి. పరమేశ్వర్లు, డా. సాదం ఐలయ్య, డా. వి. భాస్కర్, డా. కె. శ్రీనివాసులు, డా. ఎస్. అనిత, డా. ఎ. కవిత, డా. ధీరజ్, ఆర్. రేణు, స్టూడెంట్ కో ఆర్డినేటర్ లు శ్యామ్ సుందర్, మాధవి, ఆకాష్, పి. అఖిల, ముకేష్, జె. సాహిత్య, ఎం. సూరి దుర్గ, ఎం. అరవింద్ మరియు కళాశాలఅధ్యాపకులు ,విద్యార్థులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌లో సమన్వయలోపం ఉంది

- అసెంబ్లీ ఎన్నికల్లో అహంకారమే పార్టీని ఓడించింది
- పార్టీకి ఇప్పటికీ సరైన నిర్మాణం లేదు
- బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యేనే సుప్రీం
- శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

అసెంబ్లీ ఎన్నికల్లో అహంకారమే బీఆర్ఎస్ పార్టీని ఓడించిందంటూ శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. లోక్ సభ ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ.. బీ ర్ఎస్ పార్టీపై గుత్తా సుఖేందరెడ్డి కీలక వ్యాఖ్యలు చేసి.. చర్చకు తెరలేపారు. ఎవరిని నిలబెట్టినా గెలుస్తామనే అహంకారం వల్లే బీఆర్ఎస్ అధికారాన్ని కోల్పోయిందని గుత్తా విశ్లేషించారు. బీఆర్ఎస్ పార్టీలో సమన్వయలోపం ఉందని చెప్పుకొచ్చారు. టీఆర్ఎస్ అయినా, బీఆర్ఎస్ అయినా పార్టీకి ఇప్పటికీ సరైన నిర్మాణం లేదంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు గుత్తా సుఖేందర్ రెడ్డి. నల్లగొండ జిల్లా ఊరుమడ్లలో మీడియాతో మాట్లాడిన గుత్తా.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యేనే సుప్రీం అని.. నియోజకవర్గానికి ఆయనే సీఎం అనే పద్ధతిని కేసీఆరే నడిపించారని ఆరోపించారు. ఎంపీలైతే వారి అభివృద్ధి నిధుల్లో మూడున్నర కోట్లు నియోజకవర్గాలకు ఇచ్చేయాలని.. కోటిన్నర వారి దగ్గరే పెట్టుకోవాలని.. అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యేలు పిలిస్తేనే వెళ్లాలని.. పిలవకపోతే వెళ్లొద్దని కేసీఆర్ చెప్పేవారని గుత్తా కీలక విషయాలు బయట పెట్టారు. ఎమ్మెల్సీల పరిస్థితి అయితే కరివేపాకు కంటే అధ్వానంగా ఉండేదంటూ సంచలన విషయాలు తెలిపారు గుత్తా. బీఆర్ఎస్ పార్టీలో.. ఉద్యమకారుల పేరుతో చాలా మంది కోటీశ్వరులయ్యారంటూ గుత్తా ఆరోపించారు. నల్గొండ జిల్లాలో కొందరు లిల్లీపుట్‌లను తయారుచేశారని విమర్శించారు. పల్లీ, బఠానీలు అమ్ముకునే నేతలు కోట్లకు పడగలెత్తారంటూ కీలక ఆరోపణలు చేశారు. త్వరలో వారి బండారం మొత్తం బయటపెడతానని గుత్తా వెల్లడించారు. తనను విమర్శించే బీఆర్ఎస్ నేతలు ఆత్మవిమర్శ చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం మీద ప్రజల్లో భారీ అంచనాలున్నాయని.. ఖజానా ఖాళీగా ఉండడం వల్ల సర్కారుకు కనీసం ఏడాదైనా సమయం ఇవ్వాలంటూ గుత్తా చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ పాటించిన కొన్ని పద్ధతులే పార్టీ నిర్వీర్యానికి కారణమయ్యాయని.. అందుకే అధికారం కోల్పోయిన 3 నెలల్లోనే పేకమేడల్లా కూలిపోవాల్సి వచ్చిందని గుత్తా సంచలన ఆరోపణలు చేశారు. పార్టీ ఎవరికి నాయకత్వ బాధ్యతలు అప్పగించిందో.. ఎవరిని మంత్రులను చేసిందో వారి వల్లే ఎక్కువగా నష్టం జరిగిందని గుత్తా సుఖేందర్‌రెడ్డి ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల్లో 30 నుంచి 35 మందిని మార్చితే ప్రభుత్వం వచ్చేదనే అభిప్రాయం చాలామందికి ఉందన్నారు గుత్తా. ఏ రాజకీయ పార్టీ అయినా గెలిచినా ఓడినా.. అందుకు కారణాలేంటనే సమీక్ష చేసుకోవాల్సిన అవసరం ఉంటుందని.. ఈ విషయాలను తాను, హరీశ్‌రావు.. కేటీఆర్‌కు చాలాసార్లు చెప్పామని గుత్తా సుఖేందర్ రెడ్డి వివరించారు. అయితే కేసీఆర్‌కు చెప్పే అవకాశం మాత్రం ఇవ్వలేదని గుత్తా అసహనం వ్యక్తం చేశారు. తనకు ఏ పార్టీలో చేరాల్సిన అవసరం లేదని.. తన కుమారుడు అమిత్ రెడ్డి ప్రస్తుతం వ్యాపారాలు చేసుకుంటున్నారని చెప్పారు. సమయం వచ్చినప్పుడే ఆలోచన చేస్తారన్నారు. రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉన్నందున తనకు పార్టీ ఉండదంటూ.. గుత్తా సుఖేందర్ రెడ్డి చెప్పుకొచ్చారు.

# నేడు కేంద్ర మంత్రుల రాక

- నల్లగొండ, మహబూబాబాద్ లో కిరణ్ రిజిజు విజిట్
- జహీరాబాద్, చేవెళ్లకు పీయూష్ గోయల్
- అభ్యర్థుల నామినేషన్ దాఖలుకు హాజరు



**విశాలభారతి,బ్యూరో :**

రాష్ట్రానికి పలువురు కేంద్ర మంత్రులు సోమవారం రానున్నారు. నల్లగొండ, మహబూబాబాద్ లో కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు పర్యటించనున్నారు. అలాగే జహీరాబాద్, చేవెళ్ల పార్లమెంట్లలో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ పర్యటించనున్నారు. సోమవారం మహబూబాబాద్, నల్లగొండ, జహీరాబాద్, చేవెళ్ల పార్లమెంట్ సెగ్మెంట్లకు చెందిన అభ్యర్థులు నామినేషన్లు వేయనున్నారు. ఈ నేపథ్యంలో ప్రచారానికి గాను వారు తెలంగాణకు రానున్నారు. కాగా మహబూబాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి సీతారాం నాయక్ నామినేషన్ వేయనున్నారు. నల్లగొండకు సైదిరెడ్డి, జహీరాబాద్ నుంచి బీబీ పాటిల్, చేవెళ్ల నుంచి కొండా విశ్వేశ్వర్ రెడ్డి నామినేషన్ వేయనున్నారు.

# టీఎస్ ఆర్జేసీ ప్రవేశ పరీక్ష పూర్తి

- 61,442 మంది హాజరు
- గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి వెల్లడి

**విశాలభారతి, హైదరాబాద్ బ్యూరో :**

తెలంగాణ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో కొనసాగుతున్న 35 జూనియర్ కాలేజీల్లో 202425 విద్యాసంవత్సరానికి గాను ఫస్ట్ ఇయర్ ప్రవేశాలకు నిర్వహించిన ప్రవేశ పరీక్ష పూర్తయింది. ఈ పరీక్షను రాష్ట్ర వ్యాప్తంగా 309 పరీక్ష కేంద్రాల్లో నిర్వహించినట్లు తెలంగాణ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి సీహెచ్ రమణకుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 వరకు పరీక్ష నిర్వహించినట్లు పేర్కొన్నారు. కాగా ఈ పరీక్షకు మొత్తం 73,528 మంది దరఖాస్తు చేసుకోగా 61,442 మంది హాజరైనట్లు ఆయన చెప్పారు. 84 శాతం హాజరు నమోదైందని ఆయన వెల్లడించారు.

# టెట్ దరఖాస్తులు @ 2,86,386



- పేపర్ 1కు 99,958
- పేపర్ 2కు 1,86,428 అప్లికేషన్లు
- శనివారం ముగిసిన గడువు

**విశాలభారతి, హైదరాబాద్ బ్యూరో :**

టెట్ దరఖాస్తుల ప్రక్రియ శనివారం అర్ధరాత్రి 12 గంటలతో ముగిసింది. కాగా తెలంగాణ వ్యాప్తంగా మొత్తం 2,86,386 అప్లికేషన్లు వచ్చాయి. పేపర్ 1కు 99,958 మంది దరఖాస్తులు చేసుకోగా పేపర్ 2కు 1,86,428 అప్లికేషన్లు వచ్చాయి. వాస్తవానికి ఈనెల 10వ తేదీ వరకు అప్లికేషన్ కు లాస్ట్ డేట్ ఉండగా మరో 10 రోజులు అధికారులు గడువు పెంచారు. ఈనెల 10వ తేదీ నాటికి 2 లక్షల అప్లికేషన్స్ రాగా.. గడువు మరో 10 రోజులు పెంచడంతో మరో 80 వేల మందికి పైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు.

# ఈసీ ఆదేశాలను పాటించేది లేదు

**ఆ పదాలను తొలగించడం అవమానకరం • చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే వెల్లడి**



**విశాలభారతి**

ఈసీ ఆదేశాలకు తాము కట్టుబడి ఉండబోమని, పార్టీ గీతం నుంచి ఆ పదాలను తొలగించడం మహారాష్ట్రకు అవమానకరమని ఉద్ధవ్ ఠాక్రే వెల్లడించారు. మహారాష్ట్రలో శివసేన (యూబీటీ)కు చెందిన కొత్త ప్రచార గీతం వివాదంలో పడింది. అందులోని జైభవానీ, హిందూ అనే పదాలను తొలగించాలని సూచిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం తమకు నోటీసులు పంపిందని పార్టీ చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే వెల్లడించారు. తుల్జా భవానీ ఆశీస్సులతో ఛత్రపతి శివాజీ మహారాజ్ హిందవీ స్వరాజ్‌ను స్థాపించారు. మతం, భవానీ మాత పేర్ల మీద మేం ఓట్లు అడగటం లేదు. ఈ పదాలను తొలగించమనడం అవమానకరం. దీన్ని మేం సహించం'' అని ఉద్ధవ్ పేర్కొన్నారు. ''ఒకవేళ మా మీద చర్యలు తీసుకోవాలనుకుంటే.. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రధాని మోడీ 'బజరంగ్ బలీ' ప్రస్తావన తెచ్చినప్పుడు ఏం చేసిందో ఈసీ చెప్పాలి. అయోధ్య ఉచిత దర్శనం పేరిట అమిత్ షా ఓట్లడిగారు'' అని తెలిపారు. ప్రస్తుతం మతం పేరిట ఓట్లడుగుతున్నారని.. ఈ విషయంలో నిబంధనలు ఏమైనా మారాయా? అని 'ఈసీ'ని ఉద్ధవ్ ప్రశ్నించారు.



## ఒక్కో ఉద్యోగికి దాదాపు

# 41 లక్షల బోనస్

### ఆనందంతో కన్నీళ్లు పెట్టుకున్న ఉద్యోగులు

**విశాలభారతి**

ప్రైవేట్ కంపెనీ ఏదైనా లాభాల్లో నడుస్తున్నప్పుడు అందుకు సహాయపడిన ఉద్యోగులకు ఎంతో కొంత బోనస్ రూపంలో అందజేస్తారు. అయితే ఓ కంపెనీ తన ఉద్యోగులందరికీ భారీగా బోనస్ ప్రకటించి వార్తల్లో నిలిచింది. తమ కంపెనీలో పనిచేసే మొత్తం 198మంది ఉద్యోగులకు రూ.83 కోట్లు బోనస్ గా ఇచ్చింది. అంటే ఒక్కో ఉద్యోగికి దాదాపు 41 లక్షల రూపాయలు బోనస్ గా వచ్చాయి. ఏదో కొద్ది మొత్తంలో బోనస్ వస్తుందనుకున్న ఉద్యోగులకు... ఊహించని రీతిలో పెద్ద ఎత్తున డబ్బులు రావడంతో వారి ఆనందానికి అవధులు లేదు. ఆనందంతో కన్నీళ్లు పెట్టుకున్నారు ఉద్యోగులు. ఉద్యోగులకు ఇంత భారీ ఎత్తున బోనస్ ఇచ్చిన కంపెనీ పేరు జాన్స్ ప్రాపర్టీస్. ఇది అమెరికాకు చెందిన రియల్ ఎస్టేట్ కంపెనీ. తాము ఇలా ఇచ్చిన బోనస్ తో ఉద్యోగస్తుల జీవితాలపై గణనీయమైన ప్రభావం చూపుతుందని.. తమ కంపెనీలో పని చేస్తున్న ప్రతి ఉద్యోగి కృషి అంకితభావానికి తాను కృతజ్ఞత తెలుపుతున్నట్లు కంపెనీ ప్రెసిడెంట్ ఎడ్వర్డ్ సెయింట్ జాన్ అన్నారు. కాగా, ఈ బోనస్ ప్రకటించింది 2019లో కాగా ఈ వార్త ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

# కేసీఆర్.. రేవంత్ ఒక్కటే



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

ఇంటింటికి నోట్లు పంచి తనను దుబ్బాకలో బీఆర్ఎస్ నేతలు హరీష్, ప్రభాకర్ రెడ్డి ఒడగొట్టారని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు మండిపడ్డారు. ఆదివారం ఆయన మాట్లాడారు. 'డబ్బులు పంచలేదని దుబ్బాక వేంకటేశ్వర స్వామి గుడి మీద ఒట్టేస్తారా?. కేసిఆర్‌కి రేవంత్‌కు పెద్ద తేడా ఏమీ కనపడట్లేదు. సైకిల్ గుర్తు మీద గెలిచిన వ్యక్తికి కేసిఆర్ మంత్రి పదవి ఇస్తే.. కారు గుర్తుపై గెలిచిన అభ్యర్థులకు రేవంత్ ఎంపీ సీట్లు ఇచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లది బొమ్మ బొరుసుల బంధం. కేసిఆర్, రేవంత్ తెలంగాణకు హాని చేసే వ్యక్తులు. ముందుంది ముసల్ల పండగ. బీజేపీకి నరేంద్ర మోదీకి వ్యతిరేకంగా మాట్లాడే రేవంత్‌కి మాకు ఎలా సంబంధం ఉంటది? ఆయన ఎడమ, కుడి పక్కన కూర్చున్న వాళ్లే ఆయన కుర్చీ లాక్కుంటారు తప్ప ఇంకొక్కరు కాదు.

కవిత కంటే ముందు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, రాబర్ట్ వాద్రాను కూడా ఈడీ పిలిచి ప్రశ్నించింది. సోనియాను అరెస్ట్ చేయలేదు కాబట్టి కాంగ్రెస్, బీజేపి ఒక్కటే అని ఎందుకు మాట్లాడడం లేదు. కొంత మంది కమ్యూనిస్ట్ ముసుగులో ఛానెల్స్ పెట్టుకొని మా మీద అసత్య ప్రచారాలు చేస్తున్నారు. కవితను అరెస్ట్ చేయకుంటే బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటా?. గత నవంబర్‌లో ఉన్న వాతావరణమే ఈరోజు ఉంది. రింగ్ రోడ్డును అష్ట వంకర తిప్పిన వ్యక్తి వెంకట్రామిరెడ్డి. డీసీపీ రాధాకిషన్ వాగ్మూలంలో వెంకట్రామిరెడ్డి కంపెనీ రాజ్‌పుష్ప నుంచి ఎన్నికలకు డబ్బులు పంపించాం అని వెల్లడించారు. దాని మీద రేవంత్ ఎందుకు చర్యలు లేవు. ఎందుకంటే ఆయన పొంగులేటి శ్రీనివాసరెడ్డి వియ్యంకుడు.

కాంగ్రెస్‌కి బీఆర్ఎస్‌తో సంబంధాలు లేకుంటే వెంకట్రామిరెడ్డినీ ఎందుకు చర్యలు తీసుకోవట్లేదు. 2015లో ఓటుకి నోటు కేసు వస్తే 2024 వరకు రేవంత్‌ను కాపాడింది ఎవరు?. రేవంత్‌ను దేవుడు కూడా కాపాడలేడు. రేవంత్ ఓటుకు నోటు దొంగ అని అంతా అన్నారు కదా. రెండు కుటుంబాల మధ్య సత్సంబంధాలు ఉన్నాయి కాబట్టే వెంకట్రామిరెడ్డి, కవితను అరెస్ట్ చేయట్లేదు. మెదక్‌కి వెంకట్రామిరెడ్డికి ఏం సంబంధం?. పోరాటాల గడ్డ మీద ఒక్క ఉద్యమకారుడు కేసిఆర్‌కు దొరకలేదా!. అరువు తెచ్చుకున్న వ్యక్తి నాకు పోటీనా?. రూపాయి ఖర్చు లేకుండా 2021లో కేసిఆర్ కాళ్ళు మొక్కి వెంకట్రామిరెడ్డి ఎమ్మెల్సీ అయ్యారు. పఠాన్ చెరువులో కాంగ్రెస్‌ను ఒడగొట్టిన వ్యక్తికి మెదక్ అభ్యర్థిగా కాంగ్రెస్ ప్రకటించింది' అని రఘునందన్ రావు అన్నారు.

# జనసేన అభ్యర్థి ఆస్తులు రూ.894.92 కోట్లు

### కోవూరు అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ప్రకటన

**విశాలభారతి**

ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. అన్ని ప్రధాన పార్టీల అభ్యర్థులు మంచి ముహూర్తాలు చూసుకొని నామినేషన్లు దాఖలు చేస్తున్నారు.వాటిల్లో తమ ఆస్తుల వివరాలను, అప్పుల వివరాలను ప్రకటిస్తున్నారు. కోవూరు టీడీపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అత్యంత ధనవంతురాలైన అభ్యర్థిగా నిలిచారు. ప్రశాంతిరెడ్డిప్రభాకర్ రెడ్డి ఆస్తుల్లో మొదటి స్థానంలో నిలవగా తాజాగా ఆ స్థానంలో లోకం మాధవి నిలిచారు. విజయనగరం జిల్లా నెల్లిమర్ల నుంచి జనసేన పార్టీ అభ్యర్థిగా బరిలోకి నిలిచారు. వేమిరెడ్డి దంపతులకన్నా ఎక్కువ ఆస్తులను ఆమె చూపించారు. రూ.894.92 కోట్లుగా ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా అందరూ ఆమెపైనే దృష్టిసారించారు. ఆమె ఉన్నత విద్యనభ్యసించి విదేశాల్లో ఉద్యోగం చేశారు. భర్త లోకం ప్రసాద్ తో కలిసి మిరాకిల్ సాఫ్ట్ వేర్ కంపెనీని ఏర్పాటు చేశారు. ఆ కంపెనీ మంచి లాభాల్లో ఉంది. రాష్ట్రవ్యాప్తంగా సంస్థలను విస్తరించారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఆస్తుల విలువలో మాధవి ముందువరుసలో ఉన్నారు.





# రేపు సీఎం సభకు భారీగా తరలిరండి

- **కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్**

**వనపర్తి విశాల భారతి::** నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మంగళవారం నిర్వహించే సీఎం బహిరంగ సభకు భారీ ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు తరలిరావాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ పిలుపునిచ్చారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి మల్లు రవిని అఖండ మెజార్టీతో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేసి దేశంలో కాంగ్రెస్ అధికారంలో రావాలని, రాహుల్ గాంధీ దేశ ప్రధానిగా చేయడమే అంతిమ లక్ష్యంగా పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు, పలువురు పాల్గొన్నారు.



# బీజేవైఎం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

- **పార్లమెంట్ అభ్యర్థి అరవింద్ ను గెలిపించాలి**

**ఆర్మూర్, విశాల భారతి** బీజేవైఎం ఆధ్వర్యంలో నందిపేట్ మండల కేంద్రంలో ఆదివారం యువ చౌపాల్ కార్యక్రమంలో భాగంగా నందిపేట్ ప్రధాన కూడలి నుండి వీధి వీధిలో బైక్ ర్యాలీ నిర్వహించి కేంద్రంలో నరేంద్ర మోదీని మూడవ సారి ప్రధానిగా గెలిపించుకుందాం అని గ్రామ యువకులతో చర్చించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా ఇంచార్జి చిత్తరంజన్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాని మోదీ అని దేశం మోడీ అని 70 సంవత్సరాలుగా సమస్యగా ఉన్నటువంటి 370 ఆర్టికల్ రద్దు చేశారు. రామ మందిర నిర్మాణం చేపట్టడం జరిగింది. రైతు సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. ప్రతి ఒక్క యువ ఓటరు బీజేపీకి ఓటు వేసి నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి అరవింద్ ను గెలిపించాలని యువతకి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నాయకుడు సంతోష్, జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు, యువ చౌపాల్ పార్లమెంటరీ కన్వీనర్ నాగ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి నాయకుల ఇంటింట ప్రచారం..

**చిగురుమామిడి, విశాల భారతి :** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు పైడిపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కరీంనగర్ ఎంపీగా మరోసారి బండి సంజయ్ ని గెలిపించాలని కోరుతూ గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమానికి బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు హుస్నాబాద్ కోఆర్డినేటర్ కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి బండి సంజయ్ కుమార్ ను ఎంపిక గెలిపించాలని, నరేంద్ర మోడీని మూడవసారి ప్రధానమంత్రి చేయాలని గడపగడపకు ప్రచారం నిర్వహించినట్లు చెప్పారు. దేశంలో ప్రధానమంత్రిగా మోడీ చేసిన అభివృద్ధిని, ఎంపిగా బండి సంజయ్ కుమార్ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఈనెల 22న హుస్నాబాద్ లో అసెంబ్లీ పరిధిలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఉంటుందని, ఈ కార్యక్రమానికి ఎంపీ బండి సంజయ్ కుమార్ హాజరవుతారని తెలిపారు. కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని రాంగోపాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి, బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు పైడిపల్లి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# కాలినడకన కొండగట్టుకు హనుమాన్ భక్తులు

**సిరికొండ, విశాల భారతి:** సిరికొండ మండలం చిన్న వాల్గొట్ గ్రామంలోని హనుమాన్ భక్తులు గురు స్వామి, బాబు ప్రసాద్ ఆశీర్వాదంతో రొండ్ల సాయరెడ్డి, గోగు బుమారెడ్డి, మేధారి గంగబాపు, సతీష్ రెడ్డిలు ఆదివారం కాలినడకన కొడగట్టు ఆంజనేయ స్వామి దర్శనానికి బయలుదేరారు. ఈ సందర్భంగా హనుమాన్ భక్తుడు రొండ్ల సాయరెడ్డి మాట్లాడుతూ.... నిజామాబాద్ రూరల్ నుండి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా పోటీ చేసిన రేకులపల్లి భూపతిరెడ్డి గెలవాలని, గెలుస్తే హనుమాన్ మాలలో కాలినడకన కొండగట్టుకు వస్తానని మొక్కుకున్ననని, ఆ ఆంజనేయ స్వామి తన కోరికను నెరవేర్చి అధిక మెజారిటీతో ఎమ్మెల్యేగా భూపతిరెడ్డిని గెలించడని, అందుకే కొండగట్టు ఆంజనేయస్వామి దర్శనానికి కాలినడకన బయలుదేరామని ఆయన తెలిపారు.

# బిఆర్ఎస్ గూటికి చేరిన పిఎసిఎస్ డైరెక్టర్

**దేవరుప్పుల, విశాలభారతి:** చిన్నమడుర్ గ్రామానికి చెందిన ముషిగుంపుల క్రిష్ణ మూర్తి పిఎసిఎస్ డైరెక్టర్ ఇటివల గత వారం క్రితం కాంగ్రెస్ పార్టీలో చేరిన పిదప తిరిగి నేడు మండల ఎంపీటీసీల ఫోరాం అధ్యక్షురాలు చిన్నమడుర్ ఎంపీటీసీ గొడుగు. సుజాత మల్లికార్జున్ గారి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మేడ.సోమనర్సయ్య, నియోజకవర్గ యువజన నాయకులు వంగ అర్జున్ తదితరులున్నారు.




తూకం తక్కువ.. పైకం ఎక్కువ...!
Main Edition Page 3 18 Apr 2024
https://epaper.vishalabharati.com/clip/32948



# విశాలభారతి కథనానికి స్పందన

- **తూకం తక్కువ పైకం ఎక్కువ శీర్షికతో కథనం**
- **స్పందించిన జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులు**
- **పలు హోటళ్లని తనిఖీ చేసిన ఫుడ్ ఇన్స్పెక్టర్ స్వాతి**
- **రెండు హోటళ్లకు జరిమానా**

**నల్లగొండ బ్యూరో, విశాలభారతి:** విశాలభారతి దినపత్రికలో వచ్చిన కథనానికి జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులు స్పందించారు. నల్లగొండ జిల్లా పరిధిలో పలు హోటళ్ళు,దాభాలు, రెస్టారెంట్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా ప్రజలు తినే ఆహారాలలో కల్తీ జరుగుతుందని 18వ తేదీ గురువారం రోజు విశాలభారతి దినపత్రిక లో తూకం తక్కువ పైకం ఎక్కువ శీర్షికతో ప్రచురించిన కథనానికి జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ స్వాతి స్పందించారు. శనివారం రోజు నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని పలు మండలాల్లోని హోటల్లు దాబాలలో ఆకస్మిక తనిఖీలు చేసారు. అందులో తయారు చేస్తున్న ఆహార నాణ్యతను పరీక్షించారు. ఈ సందర్భంగా చిట్యాల మున్సిపాలిటీ, మండల పరిధిలోని ఒరిస్సా దాబా, దుర్గా భవాని హోటళ్లని తనికీ చేశారు. నాణ్యతా ప్రమాణాలు పాటించని ఒరిస్సా దాబా నిర్వాహకునికి 10వేలు, దుర్గా భవాని హోటల్ కి 15వేల జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఫుడ్ ఇన్స్పెక్టర్ స్వాతి మాట్లాడుతూ హోటల్లు టిఫిన్ సెంటర్లు దాబాల్లో ఆహార నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని ఆహార నాణ్యత విషయంలో లోపాలను గుర్తిస్తే వెంటనే సమాచారం అందించాలని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడంలో తమ వంతు బాధ్యతగా నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఫుడ్ ఇన్స్పెక్టర్ వెంట చిట్యాల మున్సిపాలిటీ శానిటైజేషన్ అధికారులు సుమన్ శ్రవణ్ లు ఉన్నారు.



# గుడి నిర్మాణ కమిటీ సభ్యులకు సన్మానం

**చిట్యాల, విశాలభారతి:** మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు అంబేద్కర్ నగర్ లో వార్డు చెందిన పలువురు దాతల సహకారంతో నూతనంగా శ్రీ సీతా రామాంజనేయ స్వామి గుడి నిర్మాణాన్ని ఇటీవల పూర్తి చేశారు. గుడి నిర్మాణ కమిటీ సభ్యులను చిట్యాల పట్టణంలోని శ్రీ కనకదుర్గ ఆలయ పునఃనిర్మాణ కమిటీ సభ్యులు బొబ్బలి శివశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శివశంకర్ రెడ్డి మాట్లాడుతూ ఆలయ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో నిర్మాణాన్ని పూర్తి చేసిన సభ్యులు ఆదర్శనీయులని అయోధ్యలో శ్రీ రామ మందిరం నిర్మాణ సమయంలోనే చిట్యాల పట్టణంలో సైతం శ్రీ సీతారామాంజనేయ స్వామీ ఆలయ నిర్మాణం జరగడం మనం అదృష్టంగా భావించాలన్నారు.



# దేశం సుభిక్షంగా ఉండాలంటే మోడీ కావాలి

- **వరంగల్ బిజెపి పార్లమెంట్ ఎంపి అభ్యర్థి ఆరూరి రమేష్**

**దేవరుప్పుల, విశాలభారతి:** మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వరంగల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి అరూరి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ గ్రామానికి వెళ్లిన మళ్ళీ మోడీనే వస్తారని ప్రజలందరూ కోరు కుంటున్నారని, మోడీ పది సంవత్సరాల పాలనను చూసి ప్రజలు మళ్ళీ మోడీనే రావాలని కోరుకుంటున్నానని,పేద,బడుగు, బలహీన వర్గాలకు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే అందుకు నిదర్శనమని, అయోధ్యలో రామమందిరం నిర్మించి భారత దేశ ప్రజల గుండెల్లో నిలిచారని,అంతే కాకుండా పది సంవత్సరాల పాలనలో ఎలాంటి అవినీతి జరగలేదని,రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళాలని,కరోనా కష్టకాలంలో భారత దేశంలోని ప్రతీ బిడ్డను ఆదుకున్న గొప్ప వ్యక్తి మోడీ అని,మూడో సారి కూడా మోడీని ప్రధాని కావాలని,ఈ భారత దేశం సుభిక్షంగా, సురక్షంగా ఉండాలంటే మోడీ కావాలి, మోడీ రావాలి అని,పాలకుర్తి నియోజక వర్గంలో ప్రజలు సైతం మోడీనే కోరుకుంటున్నారని, కార్యకర్తలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని,మీరు నాకు అండగా ఉండండి నేను మీకు అండగా ఉంటానని ,కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళాలని,బిజెపి అధికారంలోకి రావాల్సిన అవసరాన్ని ప్రజలకు తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగ రామ్మోహన్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు దుబ్బ రాజశేఖర్ గౌడ్,దొంగరి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన సత్యవతి రాథోడ్

**కురవి విశాలభారతి:** మండల కేంద్రంలో వీరభద్ర ఫంక్షన్ హాల్ తిర్లపురం గ్రామానికి చెందిన కొత్త శ్రీనివాస్ భార్గమ్మ దంపతుల కుమార్తె చందన వంశి నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రివర్యులు ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ ఈ వివాహ కార్యక్రమంలో బి,ర్,యస్. జిల్లా నాయకులు నరహరి గౌడ్, బాదే నాగన్న, కలేపు శ్రీను, మాజీ సర్పంచ్ లు బోడ. శ్రీను, భద్రు, బుజ్జి, కిషన్, కౌసల్య, నాగరాజు, మండల నాయకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ ని విమర్శించే స్థాయి బిఆర్ఎస్కు లేదు

- **బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంబాల ముసలయ్య.**

**బయ్యారం, విశాలభారతి:** మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ నిన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వాక్యాలు చేసినటువంటి స్థానిక ఎమ్మెల్సీలు తక్కలపల్లీ రవీందర్రావు, సత్యవతి రాథోడ్, చేసిన వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తూ.. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని విమర్శించే స్థాయి బిఆర్ఎస్ నాయకులు లేదని, పది సంవత్సరాలు పరిపాలించినా బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని నమ్మలేకనే ప్రజలు బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఇంటికి పంపించారని, అటువంటి నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం పై బురదజల్లే మాటలు మానుకోవాలని లేకుంటే ప్రజలే మరొకసారి గట్టిగా బుద్ధి చెప్తారని, సంక్షేమ పథకాలలో ముందుకు దూసుకుపోతూ.. దేశానికి ఒక ఆదర్శంగా నిలుస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయన భాష గురించి, ఆయన పరిపాల గురించి మాట్లాడే అర్హత బిఆర్ఎస్ లో ఉన్నటువంటి నాయకులకు లేదని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు, బయ్యారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి, బయ్యారం, చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, జిల్లా కార్యాదర్శి ములుకురి వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మెగా అరేబియన్ మండి గ్రాండ్ ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

**చౌటుప్పల్, విశాలభారతి:** పట్టణ కేంద్రంలోని బస్టాండ్ ఎదురు సిపిఎం పార్టీ బిల్డింగ్ పక్కన మెగా అరేబియన్ మండి గ్రాండ్ ఓపెనింగ్ చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ గౌరవ శ్రీ వెన్ రెడ్డి రాజు చేతుల మీదగా బోయిని క్రాంతి కిరణ్, మారుపాక కార్తీక్ గౌడ్ , ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాశం సంజయ్ బాబు, కౌన్సిలర్లు గోపగోని లక్ష్మణ్, కామ్ శెట్టి శైలజ భాస్కర్, తాడూరి పరమేష్ ,మరియు పెద్దగోని రమేష్ ,బొబ్బిళ్ళ మురళి అన్నముని గోవిందరాజు, మునుకుంట్ల సత్యనారాయణ, చెరుకు సత్యనారాయణ, పసుల సురేష్, ఆవుల యేసు తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి పార్లమెంట్ ఎన్నికల కోఆర్డినేటర్ గా మౌనిక

**చౌటుప్పల్, విశాలభారతి:** యువజన కాంగ్రెస్ అనుబంధ సంఘం శక్తి సూపర్ షి భువనగిరి పార్లమెంటు ఎన్నికల కోఆర్డినేటర్ గా చౌటుప్పల్ పట్టణానికి చెందిన పెద్దగోని మౌనిక నియమితులయ్యారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు కొత్త కాపు శివసేన రెడ్డి గారి ఆదేశానుసారం శక్తి సూపర్ షి తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ కొత్త విద్యా రెడ్డి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకానికి సహకరించిన రోడ్లు భవనాలు శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు బివి శ్రీనివాస్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జ్ సురభి ద్వివేది,



సయ్యద్ ఖలీద్, శక్తి సూపర్ షి జాతీయ కోఆర్డినేటర్ రిషి భార్గవ గార్లకు ధన్యవాదాలు తెలియజేశారు.



# ఘనంగా అభయ ఆంజనేయ ప్రతిష్ట

**మరిపెడ, విశాలభారతి:** మండలం ఉల్లేపల్లి శివారు లూనావత్ తండా గ్రామపంచాయతీలో గత రెండు రోజులుగా జరుగుతున్న అభయ ఆంజనేయ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ఆదివారం ఘనంగా ముగిసింది. స్థానిక మాజీ సర్పంచ్ వీరమల్లు ఆధ్వర్యంలో జరిగిన ప్రతిష్టాపన మహోత్సవంలో డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యానాయక్, మాజీ జిల్లా గ్రంథాలయం చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, ఎంపీపీ గూగులోతు అరుణ రాంబాబు, మాజీ ఎంపీపీ గూగుల్ లోతు వెంకన్న జరుపుల కాలు నాయక్ తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# బొడ్రాయి ప్రతిష్ఠపానలో మానుకోట కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి

**డోర్నకల్, విశాలభారతి:** కస్న తండా గ్రామ పంచాయితీ శివారు చీమ్న తండా లో ఉత్సవ కమిటీ ప్రత్యేక ఆహ్వానం మేరకు నూతన ఆంజనేయ స్వామి, ముతులమ్మ తల్లి, బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి శ్రీ పోరిక బలరాం నాయక్. ఈ కార్యక్రమంలో డోర్నకల్ నియోజకవర్గ పార్లమెంట్ ఎన్నికల కోఆర్డినేటర్ జూలకంటి సీతారాం రెడ్డి, నాయకులు తాళ్లూరి గంగాధర్, లాలు నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డిఎస్ జగదీష్ నాయక్ మరియు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



## మురళీనాయక్ మాట్లాడే ముందు కాస్త ఆలోచించుకో..?

- సభకు జనాన్ని తీసుకవచ్చే సత్తా లేదు..
- అభివృద్ధి నిధులను ముఖ్యమంత్రిని అడిగే సత్తువ మీకు లేదు.
- మీ మీద జనం చెప్పులు విసరకుండా చూసుకోండి

**కురవి, విశాలభారతి:** మండలం కేంద్రంలో ఈరోజు టిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రివర్యులు ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ హాజరై మాట్లాడుతూ.. కమీషన్ లు కాంగ్రెస్ సంస్కృతి., నా..చరిత్ర తెలుసుకొని మాట్లాడు.. అవినీతి మరక లేని రాజకీయ చరిత్రనాది. ఓడిపోతామని తేలిపోవడంతో.. మతిభ్రమించి మాట్లాడుతున్నట్లుంది.. నోరు అదుపులో పెట్టుకుంటే మంచిది. మహబూబాబాద్ పార్లమెంట్ స్థానానికి ఈనెల 23న మాలోత్ కవిత నామినేషన్ వేస్తున్నారు బిఆర్ఎస్ శ్రేణులు తరలిరావాలి అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఐలి నరహరిగౌడ్, బాదెనాగన్న, బోడ శ్రీను, కల్లెపు శ్రీనివాస్ గౌడ్, కల్లెపు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సురమాంబ దేవి ఆశీస్సులు గౌడ కులస్తులకు ఉండాలి



**కోదాడ, విశాలభారతి:** కంఠమహేశ్వర స్వామి సురమాంబ దేవిల ఆశీస్సులు గౌడ కులస్తులకు అందరికీ ఉండాలని కౌండిన్య గౌడ సంఘం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు కేఎల్ఎన్ ప్రసాద్, బిఆర్ఎస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు అన్నారు. మునగాల మండలం నర్సింహుల గూడెం గ్రామంలో ఆదివారం కంఠమహేశ్వర సురమాంబదేవిల నూతన ఆలయ శంకుస్థాపన కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గౌడ కులస్తులు అందరు ఐక్యంగా ఉండి ఆనాదిగా వస్తున్న గౌడ కులస్తులు ఆచారాన్ని పాటించాలని తెలిపారు. ప్రతి గ్రామంలో గౌడ కులస్తుల దైవమైన కంఠమహేశ్వర స్వామి, సురమాంబ దేవిల ఆలయాన్ని ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, రామచంద్రపురం పిఎసిఎస్ చైర్మన్ గోసుల రాజేష్ గౌడ్, తండ రమేష్ గౌడ్, నర్సింహులగూడెం గ్రామ ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు అడ్వకేట్ ఉయ్యాల నరసయ్య, జర్నలిస్టు ఉయ్యాల నరసయ్య గౌడ్, పెద్ది బీముడు, గుణగంటి శ్రీహరి, గుణగంటి సుధాకర్, పెద్ది నాగరాజు, తొండల శ్రీకాంత్ గౌడ్, ఉయ్యాల మధు, ఉయ్యాల రాము, ఉయ్యాల వెంకటేశ్వర్లు, గ్రామ గౌడ కుల పెద్దలు, గౌడ కుటుంబ సభ్యులు సతీ సమేతంగా పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## కెఎన్ఎం కళాశాలలో అభ్యాసక పరిచయం

**మిర్యాలగూడ, విశాలభారతి:** కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వైస్ ప్రిన్సిపాల్ టి.వెంకట రమణ అధ్యక్షతన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం లెర్నింగ్ సపోర్ట్ సెంటర్ లో 202324 డిగ్రీ ప్రథమ సంవత్సరానికి గాను ప్రవేశం పొందిన విద్యార్థులకు అభ్యాసక పరిచయ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు.వైస్ ప్రిన్సిపాల్ టి వెంకట రమణ మాట్లాడుతూ ఈ విశ్వ విద్యాలయంలో విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉత్తమ స్థానాలలో కొనసాగుతున్నారని అన్నారు.
అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లెర్నింగ్ సపోర్ట్ సెంటర్ కోఆర్డినేటర్ యన్ కోటయ్య మాట్లాడుతూ అంబేద్కర్ యూనివర్సిటీకి న్యాక్ ఏ గ్రేడ్ రావడంతో పాటు ఉన్నత విద్యలో మెరుగైన ఫలితాలను సాధిస్తూ క్యూఆర్ కోడ్ తో టెక్నాలజీ కలిగిన సర్టిఫికెట్స్ ను అందజేస్తుందనీ, ఈ విద్యాలయంలో ఉన్నత చదువులు చదివి అనేక ఉపాధి అవకాశాలను పొందుతున్నారని, లెర్నింగ్ సపోర్ట్ సెంటర్ కార్యక్రమాలు, విశ్వవిద్యాలయ కార్య కలాపాలు,ఫిజికల్ గా తరగతులు,ఆన్ లైన్ లో తరగతులు,కోర్సుల వివరాలు, సెమిస్టర్ విధానంలోపరీక్షలు , నమూనా పరీక్షా మోడల్ పేపర్స్,ప్రాక్టికల్స్, యూనివర్సిటీ యూట్యూబ్ క్లాసుల గూర్చి,ఆడియో క్లాసుల గూర్చి అవగాహన కల్పిస్తూ వాటిపైన విద్యార్థులు కూడా అవగాహన పెంచుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఐ క్యూ ఏ సి కోఆర్డినేటర్ ఈ రామిరెడ్డి, కౌన్సిలర్స్ పి.ప్రభాకర్ రావు, వెంకటేశ్వర్లు,అహ్మద్ పాషా, లక్ష్మణ్,వెంకన్న మరియు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.



## మల్కాజ్ గిరిలో గెలిచేది మేమే

- ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి

**ఎల్బీనగర్ ,విశాలభారతి:** ఎల్బీనగర్ లో ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ ఆధ్వర్యంలో బి ఎన్ రెడ్డి నగర్ కాలనీ లోని నివాసము నందు ఎల్బీనగర్ నియోజకవర్గంలోని బి ఆర్ యస్ , బిజెపి పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మల్కాజ్ గిరి నియోజకవర్గం పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీమతి పట్నం సునీత మహేందర్ రెడ్డి విచ్చేసారు. ఈ సందర్భంగా పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ మల్కాజ్ గిరి పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగురటం ఖాయం అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో మేలు కలిగిస్తున్నాయని అన్నారు . ఈ కార్యక్రమం లో రజక సంఘాల సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు జూపల్లి అంజయ్య, బచన్ , రషీద్ , మౌలానా భాష , జువ్వగాని రాజు గౌడ్ , పాశం శ్రీకాంత్ , సిలిమర్తి శేఖర్ , కార్తీక్ , జితేందర్ , కార్తీక్ , జితేందర్ , పాటి రాంబాబు గౌడ్ , వరలక్ష్మి , సరస్వతి , స్వప్న,పద్మ , అమృత , మాధవి , రేణుక , గణపతి నాయక్ , గోవర్ధన్ నాయక్ , శ్రీధర్, శేఖర్ , సునీత , వాణి, అనంతుల ప్రహ్లాద్ రాజు , హరి , అభి , ఆటో వెంకట్ , టీంకు , ప్రశాంత్ , సతీష్ , దినేష్ అంజమ్మ , కోటి, నరేష్, నాగరాజు , సత్యనారాయణ , కృష్ణ , మణి , చంద్ర శేఖర్ , యాదగిరి , నరసింహ గౌడ్ , ఆనంద్ , ప్రసాద్ , తిరుపతి , జానకి తదితరులున్నారు.





## కంటోన్మెంట్ లో కారు జోరు

- చక్రం తిప్పిన ఇంచార్జి రావుల,
- ఎమ్మెల్యే రాజశేఖర్

**విశాలభారతి,సికింద్రాబాద్ కంటోన్మెంట్ :** సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో కారు జోరు పెంచింది.గులాబీ అభ్యర్థి నివేదిత కోసం ఇంచార్జి రావుల శ్రీధర్ రెడ్డి,మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మార్క్ తో పార్టీ లోకి చేరికల కొనసాగయి. 2వ వార్డు పరిధిలోని రసూల్ పురా నుంచి కాంగ్రెస్, బీజేపీకి చెందిన సీనియర్ నాయకులు, కార్యకర్తలు మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కంటోన్మెంట్ ఉప ఎన్నికల ఇంచార్జ్ రావుల శ్రీధర్ రెడ్డి సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. బీఆర్ఎస్ తోనే అన్నివర్గాలకు న్యాయం జరుగుతుందని వివరించారు. ఎవరెన్ని మాయమాటలు చెప్పినా, ప్రజలంతా గులాబీ పార్టీ వెంటే ఉన్నారని స్పష్టం చేశారు. కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత గెలుపు ఖాయమని నేతలు ధీమా వ్యక్తం చేశారు.గులాబీ పార్టీలో చేరిన నేతల్లో షేక్ మహమ్మద్, దావూద్ ఖాన్, ఆసిఫ్, అక్రమ్, మహమ్మద్ జాఫర్, మహమ్మద్ సిరాజ్, జాఫర్, రమేష్, మహ్మద్ సలీం తదితరులు ఉన్నారు.

**ఆరాధనలో పాల్గొన్న నివేదిత**

సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం 7వ వార్డు తిరుమలగిరిలోని లాల్ బజార్ లో సీఎస్ఐ గ్యారిసన్ వెస్లీ చర్చ్, గ్రేఫాల్ గాస్పల్ చర్చిలను బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత సాయన్న ఆరాధనలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలలు నిర్వహించారు.. అనంతరం 2వ వార్డు రసూల్ పురా పరిధిలోని న్యూ లైఫ్ ప్రేయర్ పవర్ చర్చిలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లోనూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత పాల్గొన్నారు. ఈ ప్రత్యేక ప్రార్థనల్లో రెవరెండ్ జోసెఫ్ అయ్య, పాస్టర్ స్టువర్ట్ బి. క్లైమెట్ రాజ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కేబీ శంకర్ రావు, చంద్రశేఖర్, రెనాల్డ్, మహేశ్, జీవ, చర్చి కమిటీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సివిల్స్ పరీక్షల్లో ఇంటర్వ్యూ విధానాన్ని ఎత్తివేయాలి

- జాజుల లింగంగౌడ్
- ఇంటర్వ్యూ విధానం వల్ల ఓబీసీలకు అన్యాయం

**సికింద్రాబాద్ , విశాలభారతి:** కేంద్ర ప్రభుత్వం నిర్వహించే సివిల్స్ పరీక్షల్లో ఇంటర్వ్యూ విధానాన్ని ఎత్తివేయాలని దీనివల్ల ఓబిసిలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఒక ప్రకటన లో అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఐదు రోజుల క్రితం విడుదల చేసిన యూపీఎస్సీ పరీక్ష ఫలితాలలో అరణ్య రెడ్డికి రాత పరీక్షలో 875 మార్కులు రాగా ఇంటర్వ్యూలో 190 మార్కుల వేశారని ఆమె జాతీయ స్థాయిలో మూడో ర్యాంకు సాధించిందని అన్నారు.అదే ఓబీసీ వర్గాలకు చెందినటువంటి ఐశ్వర్యం ప్రజాపతి అనే విద్యార్థికి రాత పరీక్షలో 890 మార్కులు వచ్చాయని కానీ ఇంటర్వ్యూలో కేవలం 154 అతి తక్కువ మార్కులు మాత్రమే వేశారని బీసీల పట్ల పక్షపాత ధోరణి స్పష్టంగా కనబడుతోందని అన్నారు.ఇలా ఎంతోమంది ఓబీసీలు రాత పరీక్షలో అత్యధిక మార్కులు సాధించి ప్రతిభ కనబరుస్తున్న కావాలనే ఓబీసీలకు ఇంటర్వ్యూలో తక్కువ మార్కులు వేస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, జానపాటి రవి, శేఖర్, ఈశ్వర్ పాల్గొన్నారు.



## మిత్రురాలి కూతురు వివాహానికి చేయూత

**చిట్యాల, విశాలభారతి:** తమతో కలిసి చదువుకున్న స్నేహితురాలి కూతురు వివాహానికి తోటి మిత్రులు చేయుతనందించారు.చిట్యాల పట్టణంలోని జడ్పీ హైస్కూల్ లో 1995 96 10వ తరగతి బ్యాచ్ విద్యార్థులు తమ తోటి మిత్రురాలు కసిరెడ్డి ప్రభ తన కూతురు శ్రీజ వివాహం సందర్భంగా ప్రభతో కలిసి చదువుకున్న స్నేహితులు ఆర్దిక తోడ్పాటు అందించేందుకు ముందుకు వచ్చారు.అందరూ కలిసి సేకరించిన రూ.26500లని బహుమతిగా అందించారు. అలాగే ఇంటర్మీడియట్ మిత్రులు కూడా రూ68,964 లను అందజేశారు.ఈ కార్యక్రమంలో మూడ వెంకటాద్రి,అమరోజు దయానంద్, జొర్రిగల జ్యోతి, పెద్దగోని మాధవి, మూడ ఉమారాణి,రేపాక సత్య నారాయణ, జమండ్ల నర్సిరెడ్డి, ఎ.భాగమ్మ, గుంటోజు అనంత చారి, ఎస్.సుజాత,జి.వెంకన్న, జి. వెంకటేశ్వర్లు,జి. ప్రభావతి, ఎన్.జ్యోతి , జయమ్మ,ఎం. కుమారస్వామి, అనిత, లింగయ్య, వినయ్, పరమేష్, రాఘవరెడ్డి, వరప్రసాద్ లు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి వలసలు

**పాలకీడు, విశాలభారతి:** మండల కేంద్రంలోని కల్మెట్ తండా గ్రామంలో రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి ఆధ్వర్యంలో హుజుర్నగర్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితుడై పాలకీడు మండలం కల్మెట్ తండా గ్రామానికి చెందిన BRS నాయకుడు భూక్యా చరణ్ ఈ రోజు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు NVసుబ్బారావుమరియు ఎంపీపీ భూక్యా గోపాల్, జడ్పీటీసీ మోతిలాల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు.ఉత్తమ్ కుమార్ రెడ్డి నియోజకవర్గంలో పలు రకాల అభివృద్ధి కార్యక్రమంలు, మరియు నియోజకవర్గం లోని మండలం లలో రైతు లకోసం లిఫ్ట్ లు, మరియు చెక్ డ్యాములు కూడా కట్టించారు. ఈ కార్యక్రమంలో భూక్యా శోభన్, భూక్యా నాగరాజు భూక్యా సైదా, జిల్లా కార్యదర్శి బానోత్ సైదా పాల్గొన్నారు.



## ఉపాధి కూలిగా మారిన ఉద్యమ మాలి

- ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి జీ సక్రు

**గార్ల, విశాలభారతి:** శ్రమజీవుల కష్టాలు, స్వేద జీవుల బాధలు ఆ శ్రమను అనుభవించిన వారికే చాలా బాగా తెలుస్తాయని, మిర్చి పంట చేతికి రాక రైతులు ఉపాధి కూలీలుగా మారి, మండుటెండల్లో మాడి కుటుంబ పోషణకు, అప్పుల చెల్లింపులకు నానా అవస్థలు పడుతుంటే, వారి బాధలు పంచుకుని, వారిలో స్థైర్యం నింపేందుకు ఉపాధి కూలీల్లో ఒకరైన మహబూబాబాద్ జిల్లా ఏఐకేఎంఎస్ ప్రధాన కార్యదర్శి జి.సక్రు. గార్ల మండలం పెద్దకిష్టాపురం గ్రామంలో తన పేరగల ఉపాధి హామీ జాబ్ కార్డు ద్వారా దాదాకుంట చెరువు పూడికతీత పనుల్లో ఉపాధి కూలీలురైతులతో కలిసి పనిచేసి, వారితో సరదా ముచ్చట్ల నడుమ స్థైర్యపు బాటలు వేశారు. అలాగే ఉపాధి హామిలో సౌకర్యాల లేమిని స్వయంగా అనుభవించి, వసతుల పట్ల ఆరా తీసి, వేసవిలో మండుటెండల్లో పని చేస్తున్న ఉపాధి కూలీలకు మంచినీరు, నీడ తదితర కనీస వసతులను ప్రభుత్వం వెంటనే కల్పించాలని, పని చేసిన కాలానికి తక్షణమే బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యమ మాలిఉపాధి కూలీగా తమతో కలిసి పనిచేసి, తమ బాధల పట్టించుకున్నందుకు ప్రజలు ఆయనను అభినందించారు.



## సివిల్స్ లో ఇంటర్వ్యూ విధానాన్ని ఎత్తివేయాల

- జాజుల లింగంగౌడ్

**మిర్యాలగూడ, విశాలభారతి:** కేంద్ర ప్రభుత్వం నిర్వహించే సివిల్స్ పరీక్షల్లో ఇంటర్వ్యూ విధానాన్ని ఎత్తివేయాలని దీనివల్ల ఓబిసిలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు రోజుల క్రితం విడుదల చేసిన యూపీఎస్సీ పరీక్ష ఫలితాలలో అరణ్య రెడ్డికి రాత పరీక్షలో 875 మార్కులు రాగా ఇంటర్వ్యూలో 190 మార్కుల వేశారని ఆమె జాతీయ స్థాయిలో మూడో ర్యాంకు సాధించిందని అన్నారు.అదే ఓబీసీ వర్గాలకు చెందిన ఐశ్వర్యం ప్రజాపతి అనే విద్యార్థికి రాత పరీక్షలో 890 మార్కులు వచ్చాయని కానీ ఇంటర్వ్యూలో కేవలం 154 అతి తక్కువ మార్కులు మాత్రమే వేశారని బీసీల పట్ల పక్షపాత ధోరణి స్పష్టంగా కనబడుతోందని అన్నారు.ఇలా ఎంతోమంది ఓబీసీలు రాత పరీక్షలో అత్యధిక మార్కులు సాధించి ప్రతిభ కనబరుస్తున్న కావాలనే ఓబీసీలకు ఇంటర్వ్యూలో తక్కువ మార్కులు వేస్తున్నారని విచారం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, జానపాటి రవి, శేఖర్, ఈశ్వర్ పాల్గొన్నారు.



## ఈటల రాజేందర్ గెలవాలి

- కార్పొరేటర్ లచ్చి రెడ్డి ఎన్నికల ప్రచారం

**ఎల్బ నగర్ ,విశాలభారతి :** బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ SKD నగర్ పరిధిలోని పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిజెపి పార్టీ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ గెలుపు కోసం బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ రావు,కాంతారావు పాల్గొన్నారు.

## శ్రీహిల్స్ కాలనీ నూతన కమిటీ ఎన్నిక

**హైదరాబాద్, విశాలభారతి:** అల్మాస్‌గూడలోని శ్రీ హిల్స్ కాలనీ ఫేజ్ 2లో గత రెండు సంవత్సరాలు క్రిందట జనరల్ బాడీని నిర్వహించి కమిటీని ఎన్నుకొన్నారు.ఆ కమిటీ ఏర్పాటు జరిగి నేటికీ రెండు సంవత్సరాలు జరుగుతున్న సందర్భంగా అసోసియేషన్ సభ్యులు ఆదివారం సమావేశమయ్యారు. గతంలో పాత కమిటీ తీసుకున్న నిర్ణయాలు, అభివృద్ధి పనులు అభినందనీయం అన్నారు. కావున ఇదే కమిటీని అధ్యక్షులుగా లక్ష్మయ్య,ప్రధాన కార్యదర్శిగా యాదగిరి రావు లు మరో సంవత్సరం పాటు కొనసాగించాలని నిర్ణయించుకున్నారు. కాలనీ అభివృద్ధికి మరింత కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## క్వారీ గుంతలో విద్యార్థి పడి మృతి

- మృతదేహాన్ని బయటకు తీసిన జెందర్ కృష్ణ, కానిస్టేబుల్ శ్రీకాంత్.

**విశాలభారతి,కీసర :** కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో క్రషర్ క్వారీ గుంతలో శనివారం ఇంటర్ విద్యార్థి అభినవ్ మృతి చెందాడు.అయితే మృతదేహాన్ని బయటకు తీయడానికి చాలా కష్టపడ్డ పోలీసులు,ఫైర్ సిబ్బంది.క్వారీ గుంత అంటే ఈత వచ్చిన వారు కూడా బయపడుతారు లోతు ఎలా ఉంటుందో ఊహకు అందదు అని.చివరికి విధి నిర్వహణలో భాగంగా కీసర జెందర్ ఏ ఎస్ ఐ కృష్ణ,కానిస్టేబుల్ శ్రీకాంత్ ఇద్దరు క్వారీ గుంతలో దిగి అభినవ్ మృతదేహం కోసం సుమారు రెండు గంటలు గాలింపు చెప్పట్టారు. చివరికి అభినవ్ మృతదేహాన్ని బయటకు తీసుకొచ్చిన జెందర్ కృష్ణ,కానిస్టేబుల్ శ్రీకాంత్.క్వారీ గుంతలో నుండి మృతదేహం బయటకు తీయడానికి కష్టపడ్డ జెందర్ కృష్ణ,కానిస్టేబుల్ శ్రీకాంత్ చేసిన సహసనికి గ్రామస్థులు ప్రశంసించారు.అలాగే కీసర సి ఐ వెంకటయ్య జెంధర్ కృష్ణ,కానిస్టేబుల్స్ శ్రీకాంత్ లను పోలీస్ స్టేషన్ లో అభినందించారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్
6
సోమవారం,
22.04.2023
హైదరాబాద్



## బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయండి

■ **ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరు(జిన్నారం),విశాలభారతి:**బిఆర్ఎస్ పార్టీ మెదక్ లోక్ సభ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా ఈ నెల 27న జిన్నారం మండలం గడ్డపోతారం ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో నిర్వహించనున్న బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. ఆదివారం సాయంత్రం జిన్నారం మండలం గడ్డపోతారంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విస్తృత స్థాయి సమావేశానికి ప్రతి గ్రామం నుండి పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు, శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో హాజరయ్యేలా చూడాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, గుమ్మడిదల జెడ్పిటిసి కుమార్ గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు బాల్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి, పార్టీల మండలాల అధ్యక్షులు రాజేష్, షేక్ హుస్సేన్, హనుమంత్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదు

■ **బిజెపి ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్**



**వనపర్తి విశాల భారతి:**నాగర్ కర్నూల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గంలోని గోపాల్ పేట, పెద్ద మందడి, ఖిల్లా ఘనపూర్, వనపర్తి రూరల్, వనపర్తి పట్టణంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం జరిగింది. బుద్ధారం గండి ఆంజనేయ స్వామి దేవస్థానంలో స్వామివారి ఆశీస్సులు తీసుకొని ఇంటింటి ప్రచారం ప్రారంభించిన సందర్భంగా బిజెపి ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్ మాట్లాడుతూ.. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల రూపంలో తీసుకొచ్చిన 420 హామీలలో రైతన్నకు సంబంధించి బ్యాంకులలో లక్ష రుణం ఉన్నవారు ఇంకొక లక్ష తీసుకోండి, ఏమీ అప్పు లేని వారు రెండు లక్షలు తీసుకోండని, కల్లాలు, కొనుగోలు కేంద్రాలలో ఉన్న వడ్లను మద్దతు ధరకు అమ్మ వద్దని ప్రతి క్వింటాలకు రూ. 500 బోనస్, పదివేల రూపాయల రైతుబంధు స్థానంలో రూ.15000 పట్టాదారు రైతులతోపాటు కౌలు రైతులకు కూడా రైతుబంధు రూ.15000, రైతు కూలీలకు యేటా రూ.12,500 డిసెంబర్ 9న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రమాణస్వీకారం చేసిన వెంటనే నెరవేస్తారని మాట ఇచ్చాడని మరి డిసెంబర్ 9న ప్రమాణ స్వీకారం చేసి ఐదు నెలలైనా రెండు లక్షల రుణమాఫీ కాలేదు వరికి క్వింటాలుకు 500 బోనస్ రాలేదు కౌలు రైతులకు కాదు పట్టాదారులు కూడా పూర్తిగా రైతుబంధు విడుదల కాలేదు రైతు కూలీలకు 12000 అతీగతీ లేదని హామీల సంగతి ఈ విధంగా ఉంటే రాష్ట్రవ్యాప్తంగా నీటి ఎద్దడితో పంటలు ఎండిపోతున్నా కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమకుట్టినట్లయినా లేదని మండిపడ్డారు. వనపర్తి నియోజకవర్గ ప్రజలు విద్యావంతులు మేధావులని భారత్ ప్రపంచంలో విశ్వ గురు స్థానంలో ఉండాలంటే నరేంద్ర మోడీ మూడవ పర్యాయం ప్రధానమంత్రిగా పీఠంకాల్సిన అవసరం ఉందన్నారు. వనపర్తి ప్రజలందరూ ప్రధానమంత్రి మోడీకి మద్దతుగా నిలబడి భరత్ ప్రసాద్ కమలం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ ప్రచారంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ, జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి ,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు



## విద్యుత్ తీగ తగిలి దుప్యాతండా వాసి మృతి

**సిరికొండ, విశాల భారతి:**సిరికొండ మండలం దుపియాతండా గ్రామానికి చెందిన నవీన్ అనే వ్యక్తి (34) ఆదివారం రోజు విద్యుత్ తీగ తగిలి మృతి చెందాడు. మండల ఎస్ఐ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం... దుపియా తాండకు చెందిన నవీన్ ఆదివారం మాలవత్ ప్రభు ప్లాటులో మొరం పని నిమిత్తం ట్రాక్టర్ తీసుకోని బయలుదేరాడని ఆ ప్లాటులో మొరం పోస్తుండగా అకస్మాత్తుగా ట్రాలీ బోర్లపడటంతో ఆ ట్రాలీని సరి చేస్తున్న తరుణంలో పైన విద్యుత్ తిగాలని చూసుకోకుండా ఇనుప రాడ్డును పైకి లేపడంతో పైన వున్నా విద్యుత్ తీగలకు తగలడంతో విద్యుత్ షాక్ తో నవీన్ అక్కడే పడి మృతి చెందడని తెలిపారు. నవీన్ కు ఇద్దరు పాపలు, ఒక కుమారుడు వున్నారు.



## హస్తం గూటికి తుర్కయంజాల్ మున్సిపాటీ కౌన్సిలర్లు

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి :**కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాకరమవుతుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు.ఆదివారం తుర్కయంజాల్ మున్సిపాలిటి, ఇంజాపూర్ 14 వార్డు కౌన్సిలర్ బొక్క రవీందర్ రెడ్డి, అభయాంజనేయ స్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ పల్సం బచ్చయ్య గౌడ్ తొర్రూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపాలిటీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్,కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కోశికె ఐలయ్య,కుంట గోపాల్ రెడ్డి,నోముల కృష్ణ గౌడ్ సమక్షంలో చేరగా మల్ రెడ్డి రంగారెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్శితుడై బిఆర్ఎస్ పార్టీని వదిలి కాంగ్రెస్ పార్టీలో చేరానని తెలిపారు. అనంతరం సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న ఎంపీ ఎన్నికల్లో, భువనగిరి ఎంపీ స్థానం నుండి పోటీ చేస్తున్న చామల కిరణ్ కుమార్ రెడ్డి గారి గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త కష్టించి పని చేయాలనీ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహుమానంగా ఇవ్వాలని కార్యకర్తలకు నిర్దేశించారు.ఈ కార్యక్రమంలో ఇంజాపూర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ పిట్ట సుదర్శన్ రెడ్డి,,కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ కన్వినర్ దేవిరెడ్డి కమల్ రెడ్డి , సీనియర్ నాయకుడు సుంకోజు కృష్ణ చారీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## పిజేఆర్ కాలనీ వాసులతో ఎంపీ అభ్యర్థి నీలం మధు భేటి

■ **సంపూర్ణ మద్దతు ప్రకటించిన కాలనీవాసులు-**

**పటాన్ చెరు,విశాలభారతి:**అమీన్ పూర్ మునిసిపాలిటీ పరిధిలోని పీజేఆర్ కాలనీ వాసులను మెదక్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ఆదివారం కలిశారు. ఎంపీ ఎన్నికలలో తనను గెలిపించాలని వారి మద్దతు కోరారు. ఈ సందర్భంగా కాలనీవాసులంతా తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. అనంతరం కాలనీలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయా సమస్యలను పరిష్కరించేందుకు తన వంతుగా కృషి చేస్తానని కాలనీవాసులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు నాగేంద్ర, రంజిత్, మణికుమార్, వంశీ బాలాజీ, రాజా, సురేష్, రవి వర్మ, అశోక్, గోపాల్, జగదీష్, రవిచంద్ర శాస్త్రి, భాస్కరరావు, హరీష్, కోటేశ్వరరావు, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.



## గులాబీ కి జై కొట్టిన మైనార్టీలు

**విశాలభారతి,కంటోన్మెంట్** కంటోన్మెంట్ నియోజకవర్గంలో మైనార్టీలు గులాబీ పార్టీకి మద్దతు తెలిపారు. ఇంచార్జి రావుల శ్రీధర్ రెడ్డి,ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి చొరవతో మినార్టీలు కార్ లో షికారుకు సిద్దమన్నారు. మల్కాజిగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి లక్ష్మణ్ సమక్షంలో 2వ వార్డుకు చెందిన మైనార్టీ నాయకులు సమావేశమయ్యారు. గులాబీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సయ్యద్ గౌస్ బస్తీ మైనార్టీ ప్రెసిడెంట్ వార్డు 2,
ఎండీ జీలానీ బస్తీ సీనియర్ నాయకుడు,ఎండీ వసీం షేక్ సీనియర్ లీడర్ వార్డు 2 ఎండీ జాకీర్ ఉద్దీన్,బీఆర్ ఎస్ మైనారిటీ నాయకుడు షేక్ హమీద్, సయ్యద్ మిన్హాజ్,షేక్ నయీం,షేక్ ఇసాక్ పాషా, షేక్ జుబైర్,ఎండి ఖలీల్ తదితరులు పాల్గొన్నారు



## ప్రొఫెసర్ కోదండరాంను కలిసిన మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు

**పటాన్ చెరు,విశాలభారతి:**తెలంగాణ జన సమితి పార్టీ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాంను కాంగ్రెస్ పార్టీ మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ కలిశారు. నీలం మధు ముదిరాజ్ హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కోదండరాం మెదక్ పార్లమెంట్ పరిధి నియోజకవర్గ రాజకీయాలపై చర్చించారు. పార్లమెంట్ ఎన్నికలలో బీసీలు గెలిచేందుకు ప్రత్యేక దృష్టి పెట్టామని చెప్పారు. తమ శక్తి మొత్తాన్ని ఉపయోగించి అభ్యర్థుల గెలుపునకు కృషి చేస్తామన్నారు. మెదక్ జిల్లాలోని ప్రజా సంఘాలన్నిటిని ఏకం చేస్తామన్నారు. బీఆర్ఎస్, బిజెపిలు ఒకే భావజాలంతో పనిచేస్తున్నాయని, ఈ ఎన్నికలలో ఆయా పార్టీలను ఓడించేందుకు అందరూ ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. మెతుకు సీమ నుంచి బరిలో నిలిచిన బీసీ బిడ్డ నీలం మధును గెలిపించుకుంటామని ప్రొఫెసర్ కోదండరాం దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ పటాన్ చెరు అసెంబ్లీ నియోజకవర్గ నేత హనుమంత రెడ్డి, టీజేఎస్ నేతలు నిజ్జన రమేష్, అంబటి శ్రీనివాస్, ధర్మార్జున్, బి. రమేష్, సర్దార్, వినోద్, ఆశప్ప, తుడుం శ్రీనివాస్ పాల్గొన్నారు.



## విద్యార్థులు క్రీడలపై ఆసక్తి చూపాలి

■ **అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ పాండురంగ రెడ్డి**

**పటాన్ చెరు(అమీన్ పూర్),విశాలభారతి:** విద్యార్థి దశ నుండే క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోనెలా తల్లితండ్రులు తమ పిల్లలను ప్రోత్సహించుకోవాలని అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగ రెడ్డి గారు అన్నారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని పిఎన్ఆర్ కాలనీలో ఏర్పాటు చేసిన బాక్స్ క్రికెట్ ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కొద్దిసేపు క్రికెట్ ఆడి అందరినీ ఉత్సాహపరిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు తలారి రాములు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.



## సర్వతో ముఖాభివృద్ధి ధ్యేయంగా పనిచేసి తీరుతాం

**వనపర్తి విశాల భారతి::** పుర ప్రజలకు, పట్టణ అభివృద్ధి శరవేగంగా పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని, సర్వతో ముఖాభివృద్ధి ద్యేయంగా పనిచేస్తానని ఎమ్మెల్యే తుడి మెఘ రెడ్డి అన్నారు. ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్ పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ.. పుర ప్రజలకు ఉత్తమ సేవలందించడంలో గత పాలకులు పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. అభివృద్ధి పేరిట మున్సిపాలిటీ ఆదాయాన్ని కొల్లగొట్టారని, ఎవరెవరు ఎంత ప్రజాధనాన్ని లూటీ చేశారో వారి నుంచి ప్రజాధనాన్ని వెలికి తీస్తామన్నారు. నూతనంగా చైర్మన్, వైస్ చైర్మన్ పదవీ బాధ్యతలు చేపట్టిన చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణలను ఎమ్మెల్యే శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ పుట్టపాకల మహేష్ మాట్లాడుతూ.. పుర ప్రజల కోసం ఉత్తమ సేవలందించడంలో వెనక్కి తగ్గమని, నాలుగేళ్లలో జరగని అభివృద్ధి ఎనిమిది నెలల్లో చేసి తీరుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కిచ్చారెడ్డి, లక్కాకుల సతీష్, మున్సిపల్ కౌన్సిలర్లు బాపనపల్లి వెంకటేష్, భాషా నాయక్, నక్క రాములు యాదవ్, విభూది నారాయణ తదితరులు పాల్గొన్నారు.




## రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

**భీమదేవరపల్లి, విశాల భారతి:**భారత రాజ్యాంగాన్ని రక్షించుకుందాం ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకుందామని మండలంలోని ముల్కనూర్ లో హుస్నాబాద్ జేఏసీ నాయకులు ఆదివారం భారత రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవడం కోసం దేశ ప్రజలు పోరాటం చేయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని జేఏసీ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వం వల్ల భారత రాజ్యాంగానికి ప్రమాదం పొంచి ఉందా అని కేంద్రలో బీజేపీ ప్రభుత్వం నిరంకుశ విధానాలను అవలంబిస్తూ మత ప్రాతిపదికన రాచరిక పాలన కొనసాగుతుందని రాజ్యాంగ సంస్థలైన సిబిఐ ఈడి ఐటి ఈసీల విధులకు ఆటంకం కలిగిస్తూ సబ్ ప్రయోజనాల కోసం వినియోగించుకుంటున్నారు విస్మరించారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ప్రత్యామ్నాయంగా ఆర్ఎస్ఎస్ విధానాలను తీసుకొచ్చే మోడీ ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. దేశంలో మతం పేరుతో విద్వేషాలు సృష్టిస్తూ దేవుడు పేరుతో ఓట్లను రాబట్టుకోవాలని బిజెపి ప్రభుత్వం చూస్తుందన్నారు. భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలంటే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో డాక్టర్ బాబాసాహెబ్ రాజ్యాంగంలో రూపొందించిన ఓటు హక్కు ద్వారా బిజెపిని ఓడించాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ చైర్మన్ కవ్వా లక్ష్మారెడ్డి, కోఆర్డినేటర్ దేగల సారయ్య, ప్రొఫెసర్ వీరన్న నాయక్, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్పాల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికలలో బిజెపి ఆర్ఎస్ఎస్లను ఓడించండి

■ **పి. రామకృష్ణ పిలుపు**

**సిరికొండ, విశాల భారతి:**బడా కార్పొరేట్ వర్గాలు అదాని అంబానీలకు అనుకూలంగా భారతదేశాన్ని, ప్రజలను మధ్యయుగాలలోకి తీసుకుపోవడానికి మూఢనమ్మకాలను, మనువాద చాందస భావాలను నూరిపోస్తూన్నారని, భారత రాజ్యాంగాన్ని మార్చి వేయటానికి కుట్రలు జరుగుతున్నాయని మతోన్మాద ప్రమాదం నుండి లౌకిక, ప్రజాస్వామిక విలువలను కాపాడుకొనుటకు పార్లమెంటు ఎన్నికలలో బిజెపి ఆర్ఎస్ఎస్ దాని మిత్రపక్షాలను ఓడించాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు పి. రామకృష్ణ పిలుపునిచ్చారు. ఆదివారం సిరికొండ మండలంలోని గడ్కోల్ గ్రామంలో మండల కార్యదర్శి ఆర్. రమేష్ అధ్యక్షతన విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరు అయి మాట్లాడుతూ.. భారతదేశ వందల వేల సంవత్సరాల నుండి అన్ని మతాలకు నిలయమైనదని, అంటరాని వారు ముస్లింలలో, క్రిస్టియన్లలో చేరారని, నేడు బిజెపి ఆర్ఎస్ఎస్ సంఘ్ పరివార శక్తులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, చరిత్రకారులు, లౌకికవాదులకు వ్యతిరేకమైన చర్యలను చేపట్టి విధ్వంస రచనకు పూనుకున్నదని ఆయన విమర్శించారు. ఆర్ఎస్ఎస్ సిద్ధాంతమే ఫాసిస్టు సిద్ధాంతమని, మెజారిటీ మైనార్టీలుగా ప్రజలను విభజిస్తూ, కుల వ్యవస్థను పోషిస్తూన్నారనీ, శ్రమజీవుల మధ్య ఐక్యతను దెబ్బతీస్తున్నారని ఆయన విమర్శించారు. బిజెపి ఫాసిస్టు పార్టీ 100 సంవత్సరాల నుండి స్కూలు శాఖలో నిర్వహిస్తుందనీ, రామరాజ్యం తెస్తాననీ హింసా కాండను తెస్తుందనిఆయనన్నారు. ఈ సమావేశంలో డివిజన్ కమిటీ సభ్యులు ఆర్. దామోదర్, ఎం. లింబాద్రి, బి. కిషోర్, మండల నాయకులు ఎం.నారగౌడ్, ఈ.రమేష్, ఎండీ. అనీష్, జి. బాల్ రెడ్డి, జి. ఎర్రన్న ఎస్. కిషోర్, బి. సర్పంచ్ సాయిలు, కె. రామన్న తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ ఎంపిటిసి కాంగ్రెస్ లో చేరిక

**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలం ఎంపిటిసి ఏలాల రాజ్ పాల్ బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనకు ముత్యాల సునీల్ కుమార్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు .ఈ సందర్భంగా ముత్యాల సునీల్ కుమార్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు.కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి జీవన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్యాల రాములు, టౌన్ అధ్యక్షుడు పుప్పాల అశోక్, మహిపాల్, గిర్మాజీ గోపి,జక్కం అశోక్,నసిర్,నరేష్, రాము, లక్ష్మణ్,మోహన్,రంజిత్,గంగారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధాన్యం తడవకుండా ముందస్తు చర్యలు తీసుకోండి

**వనపర్తి విశాల భారతి ::** అకాల వర్షాల కారణంగా ధాన్యం తడవకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ముందు జాగ్రత్త తీసుకోవాలని జిల్లా మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్ ఒక ప్రకటనలో కోరారు. జిల్లాలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో దాన్యం వర్షానికి తడవకుండా టార్పాలిన్లు సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. అకాల వర్షాలు వచ్చే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ సూచనల మేరకు కొనుగోలు కేంద్రాల నిర్వహకులతో పాటు, రైతులు సైతం అప్రమత్తంగా ఉండి ధాన్యం తడవకుండా చూసుకోవాలని కోరారు. ముఖ్యంగా ఎప్పటిధాన్యాన్ని అప్పుడే కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాలలో దాన్యాన్ని నిల్వ ఉండకుండా చూసుకోవాలని , కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని తక్షణమే లారీల ద్వారా మిల్లులకు పంపించాలని సూచించారు.


విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సినిమా
www.vishalabharati.com
epaper:vishalabharati.com
7
సోమవారం,
22.04.2023
హైదరాబాద్
vishalabharathi Telugu Daily





# అత్తమ్మ తో అత్త అత్తమ్మతో కోడలు సరసాలు!

'మా లొగిలిలో పండేదంతా పున్నమే.. మా జాబిలికి ఏడాదంతా పున్నమే..ఈ ఇంటికి మా కంటికి కను దీపం ఈ రూపం.. ప్రేమకు ప్రతీరూపం అనే పాట వేసుకోవాల్సిందే ఎప్పుడు మెగా ఫ్యామిలీ బాండింగ్ చూసినా! ఆ కుటుంబం పండగలు...పబ్బాలు..పెళ్లిలు వచ్చాయంటే కుటుంబంతా ఒకే చోట చేరి ఎంతో గ్రాండ్ గా వేడుకను సెలబ్రేట్ చేస్తుంటారు. పిల్లలు..పెద్దలు..అత్తలు కొడళ్లు..కొడుకులు..అన్నదమ్ములు...బావమరిది..ఇలా మెగా ఫ్యామిలీ మధ్య అన్యోన్యత ఎంతో అందంగా చూడ చక్కగా ఉంటుంది. ఆ కుటుంబాన్ని ఎప్పుడెప్పుడు అలా చూస్తామా? అని మెగా అభిమానలు అంతే ఆసక్తిగా ఎదురు చూస్తుంటారు. సెలబ్రిటీల్లో ఈ క్రేజ్ కేవలం మెగా ఫ్యామిలీకే సొంతం అనడంలో అతిశయోక్తి లేదు. అందులో అందరూ నటులే కాబట్టి! అభిమానుల్లో ఆ రకమైన ఎగ్జైట్ మెంట్ ఎక్కువగా కనిపిస్తుంటుంది. తాజాగా ఉపాసన అత్తమ్మ సురేఖ పచ్చడి వీడియో ఒకటి షేర్ చేసి మరోసారి మెగా అభిమానుల నోట పువ్వులు పూయించారు. కొత్తమామిడి కాయలు రావడంతో సురేఖ స్వయంగా పచ్చడి పెట్టే పనిలో ఉన్నారు. ఆవిడతో పాటు ఇంట్లో పనివారు కూడా ఉన్నారు. అప్పుడే ఉపాసన దగ్గరకొచ్చి ఉపాసన క్యా బోల్ రహే అంటూ అడిగింది. దాంతో నాకు హిందీ అసలే రాదు అని నవ్వుతూ పనుల్లో మునిగిపోయారు సురేఖ. అలాగే ఇంటికి వచ్చిన ఫ్యామిలీ మెంబర్‌ను పలుకరిస్తూ.. హాయ్ అంటీ.. వెలకమ్ టూ అత్తమ్మ కిచెన్ అంటూ మిగతా వారితోనూ ఉపాసన మాట కలిపారు. ఇక సురేఖ అత్తగారు పెద్దావిడ అంజనా దేవి కుర్చీలో కుర్చుని రిలాక్స్ అవుతున్నారు. ఉపాసన ఆవిడ దగ్గరకు వెళ్లి.ఏంటి ఇంత సీరియస్ గా ఉన్నారు? అంటే సీరియస్ ఏమీ లేదు. పనిలేక ఇలా కూర్చొన్నాను అని అంటారు ఆ పెద్దవిడ. అయితే మీ కోడలు పచ్చడి సరిగ్గా చేయడం లేదా? అని ఉపాసన అంటే?..నీవు ఇంటికి కోడలు పిల్లవు ఉన్నావ్ గా అంటూ ఆ పెద్దవిడ సమాధానం ఇస్తారు. ఈ మొత్తం వీడియోని స్వయంగా ఉపాసన షూట్ చేసి నెట్టింట రిలీజ్ చేసారు. అదిప్పుడు వైరల్ గా మారింది.




xయంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ బ్యాక్ టు బ్యాక్ ఫ్లాప్స్ నుంచి సలార్ తో బయట పడి కాస్త రిలాక్స్ అయ్యాడు. ఇకపై ప్రభాస్ నుంచి రాబోతున్న ప్రతి సినిమా కూడా ఇండస్ట్రీ హిట్, వెయ్యి కోట్ల వసూళ్లు సాధించబోతున్న సినిమాలే అనడంలో సందేహం లేదు అంటూ ఫ్యాన్స్ చాలా బలంగా నమ్ముతున్నారు. ప్రభాస్ కమిట్ అయిన సినిమాల్లో సందీప్ రెడ్డి వంగ దర్శకత్వంలో 'స్పిరిట్' సినిమా ఒకటి. అర్జున్ రెడ్డి, యానిమల్ సినిమాలతో దర్శకుడిగా తనకంటూ ప్రత్యేక శైలిని ఏర్పర్చుకుని సినిమాలు ఇలా కూడా తీయవచ్చు అనే బెంచ్ మార్క్ ను క్రియేట్ చేసిన సందీప్ రెడ్డి వంగ దర్శకత్వంలో స్పిరిట్ రూపొందబోతోంది. యానిమల్ సినిమా తర్వాత స్పిరిట్ సినిమా కోసం ఫ్యాన్స్ మరియు ప్రేక్షకుల ఎదురు చూపులు ఎక్కువ అయ్యాయి. ఏ సినిమా క్రేజ్ అంతకంతకు పెరుగుతూ ఉంటుందో ఆ సినిమా పై పుకార్లు విపరీతంగా పుట్టుకురావడం ఈ మధ్య కాలంలో చాలా కామన్ గా మారింది. ఇప్పడు స్పిరిట్ సినిమా గురించి పుకార్లు పెద్ద ఎత్తున షికార్లు చేస్తూ ఉన్నాయి. ఆ మధ్య స్పిరిట్ కథ గురించి ప్రచారం జరుగగా మొన్నటికి మొన్న హీరోయిన్ ఫిక్స్ అంటూ వార్తలు వచ్చాయి. ఇప్పటి వరకు దర్శకుడు స్క్రిప్ట్ వర్క్ లోనే ఉన్నాడు. నటీ నటుల ఎంపిక విషయంలో కనీసం చర్చలు కూడా జరపలేదు. ప్రభాస్ హీరోగా నటిస్తున్నాడు.. అంతకు మించి ఏ ఒక్క నటుడిని కానీ నటిని కానీ ఎంపిక చేయలేదు అంటూ సమాచారం అందుతుంది. స్పిరిట్ గురించి ముందు ముందు మరెన్ని ఫేక్ న్యూస్ వినాల్సి వస్తుందో...!

# అంజలికి ఖచ్చితంగా 'గేమ్ చేంజర్'..!

లుగు అమ్మాయి అయిన అంజలి కోలీవుడ్ సినిమాలతో హీరోయిన్ గా పాపులారిటీని సొంతం చేసుకుంది. తెలుగు లో కొన్ని డబ్బింగ్ సినిమాలతో కొన్ని డైరెక్ట్ సినిమాలతో సందడి చేసినా కూడా స్టార్ డమ్ మాత్రం దక్కలేదు. అంజలి సినిమాలను తెలుగు ప్రేక్షకులు, ఫిల్మ్ మేకర్స్ ఇప్పటి లైట్ గానే తీసుకునే వారు. Pకానీ ఇక నుంచి అంజలి సినిమాలకు తెలుగు మార్కెట్ లో ఖచ్చితంగా మంచి మార్కెట్ ఉండటంతో పాటు, ఆమె నటించబోతున్న సినిమాలకు కూడా బజ్ క్రియేట్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇందతా కూడా గేమ్ చేంజర్ వల్ల జరిగే అవకాశాలు ఉన్నాయట. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం.. రామ్ చరణ్, శంకర్ కాంబోలో రూపొందుతున్న గేమ్ చేంజర్ లో అంజలి కనిపించేది కొద్ది సమయం మాత్రమే అయినా కూడా మెయిన్ హీరోయిన్ కియారా పాత్రను డామినేట్ చేసే విధంగా ఉంటుందట. ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్ లో చరణ్ కు జోడీగా అంజలి కనిపించబోతుంది. ఆ మధ్య అంజలి గెటప్ మరియు చరణ్ వెంట ఆమె ప్రజెన్స్ ను చూసి ప్రేక్షకులు షాక్ అయ్యారు. చరణ్ రెండో పాత్రకు కచ్చితంగా ఆమె సరి జోడీ అనడంలో సందేహం లేదు. గేమ్ చేంజర్ సినిమా తర్వాత అంజలి క్రేజ్ టాలీవుడ్ లో రెట్టింపు అవ్వడం ఖాయం. గేమ్ చేంజర్ లో అంజలి పోషిస్తున్న పాత్ర సినిమాకు అత్యంత కీలకం. అందుకే సినిమా విడుదల తర్వాత అంజలి టాలీవుడ్ లో మరింత బిజీ అవ్వడం ఖాయం. ఇలాంటి పాత్రలు కేవలం అంజలి మాత్రమే చేయగలదు అన్నంత స్థాయిలో ఈ పాత్రలో ఆమె నటన ఉంటుందని కూడా యూనిట్ సభ్యులు అంటున్నారు. కనుక గేమ్ చేంజర్ మవీ అంజలికి కచ్చితంగా కెరీర్ లో గేమ్ చేంజర్ అవ్వబోతుంది.



# 'మ్యూజిక్ షాప్ మూర్తి' టీజర్ లాంచ్

అజయ్ ఘోష్, చాందినీ చౌదరిలు ప్రముఖ పాత్రలు పోషించిన 'మ్యూజిక్ షాప్ మూర్తి' సినిమాను ఫ్లై హై సినిమాస్ బ్యానర్ మీద హర్ష గారపాటి, రంగారావు గారపాటి నిర్మించారు. శివ పాలడుగు ఈ చిత్రానికి రచన, దర్శకత్వం వహించారు. ఈ మూవీకి సంబంధించిన ప్రమోషనల్ కంటెంట్ ఆల్రెడీ అందరినీ ఆకట్టుకుంది. ఈ చిత్రానికి సంబంధించిన టీజర్‌ను శనివారం నాడు రిలీజ్ చేశారు. ఈ మేరకు నిర్వహించిన ఈవెంట్‌లో అజయ్ భూపతి ముఖ్య అతిథిగా విచ్చేసి చిత్రయూనిట్‌ను అభినందించారు. అనంతరం చిత్రయూనిట్ మీడియాతో మాట్లాడుతూ..అజయ్ భూపతి మాట్లాడుతూ.. 'మ్యూజిక్ షాప్ మూర్తి టీజర్ చాలా బాగుంది. ఈ మధ్య కాలంలో ఓ సినిమా మీద ఇంట్రెస్ట్ క్రియేట్ చేయించడం చాలా కష్టం. టీజర్, ట్రైలర్ బాగుంటే.. సినిమాకు రావాలనే ఇంట్రెస్ట్ ఏర్పడుతుంది. అలా ఈ మూవీ టీజర్ చాలా బాగుంది.. సినిమాను చూడాలనే కోరిక కలిగేలా.. మళ్లీ మళ్లీ టీజర్ చూడాలనిపించేలా ఉంది. ఈ టీజర్‌ను గమనిస్తుంటే.. న్యూ జనరేషన్ అమ్మాయి.. ఓల్డ్ జనరేషన్ వ్యక్తితో జరిగే ప్రయాణం కనిపిస్తోంది. ఇలా రెండు భిన్న తరాల వ్యక్తులు కలిసి ప్రయాణం చేస్తే ఎన్నో మంచి విషయాలు తెలుస్తాయి. నేను కూడా అలాంటి వ్యక్తులతోనే స్నేహం చేస్తాను. అందుకే నా ఆర్‌ఎక్స్ 100 మూవీలో డాడీ పాత్ర, మహాసముద్రంలో మామ పాత్ర, మంగళవారంలో అజయ్ ఘోష్ గారి పాత్రను డిజైన్ చేశాను. అజయ్ ఘోష్ గారు కోట శ్రీనివాసరావు గారిలా అంతటి స్థాయికి ఎదిగే సత్తా ఉన్న నటులు. అంతటి స్థాయికి ఎదుగుతారని ఆశిస్తున్నాను. చాందినీ చౌదరి సినిమాలన్నీ నేను చూస్తుంటాను. పాత్రకు ప్రాధాన్యం ఉన్న సినిమాలు చేస్తుంటారు. ఈ మూవీకి సంగీతం బాగుందనిపిస్తోంది. టీజర్‌లో మ్యూజిక్ నాకు చాలా నచ్చింది. ఇలాంటి కథను రాసిన, తీసిన దర్శక నిర్మాతలకు హ్యాట్సాఫ్. ఈ చిత్రాన్ని అందరూ తప్పకుండా చూసి ఆదరించాలి' అని అన్నారు.






సుప్రసిద్ధ నటులు పద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవి, మాదాపూర్ లో యోదా డయాగ్నొస్టిక్స్ కొత్త బ్రాంచ్ ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యోదా అధినేత కంచర్ల సుధాకర్ ను మంత్రి దామోదర్ రాజ నరసింహ ఒక ప్రశ్న అడిగారు, 'ఈ డయాగ్నొస్టిక్ సెంటర్ చాలా a ఉంది కదా, మరి ఇది పేద వారికి ఎంత వరుకు ఉపయోగపడుతుంది అని?' దానికి సమాధానం గా చిరంజీవి స్టేజి పై ఇలా చెప్పారు.చిరంజీవి మాట్లాడుతూ: కంచర్ల సుధాకర్ నాకు తమ్ముడు లాంటి వాడు, ఆయన గతంలో అమీర్ పేట లో యోదా బ్రాంచ్ ప్రారంభించినప్పుడు నేను అడిగాను, అత్యాధునిక సదుపాయాలతో ఉన్న ఈ యోదా డయాగ్నొస్టిక్ సెంటర్ పేద ప్రజలకు, మా సినిమా కార్మికులకు ఎంత వరుకు ఉపయోగపడుతుంది అని? దానికి కంచర్ల సుధాకర్ ఇలా అన్నారు "అన్నయ్య మన సినిమా వారి అందరికి హెల్త్ కార్డు ఇస్తాను, అవి చూపిస్తే వారికి అతి తక్కువ ధరలకే ఇక్కడ ఉన్న అన్ని టెస్టులు చేయించుకో వచ్చు అని". ఆ మాటలకి నాకు ఎంతో స్ఫూర్తి కలిగి, నా చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ ని యోదా డయాగ్నొస్టిక్ తో అనుసంధానం చేసి 14,000 మంది సినీ కార్మికులకు వారి కుటుంబాలకు హెల్త్ కార్డ్స్ ని మంజూరు చేశాము. ఇప్పుడు ఈ మాదాపూర్ బ్రాంచ్ ప్రారంభోత్సవం సందర్భంగా యుట్యూబర్స్, ఇన్ఫ్లుఎన్సర్స్ కి కూడా హెల్త్ కార్డ్స్ మంజూరు చేస్తున్నాం. అని చెప్పి చిరంజీవి స్వయానా ఆయన చేతుల మీదగా హెల్త్ కార్డ్స్ మంజూరు చేశారు. కంచర్ల సుధాకర్ లాంటి వ్యక్తి చాలా అరుదుగా ఉంటారని, ఒక పక్క వ్యాపారం ఇంకో పక్క ఉదాసీనత రెండు చాటుకోవడం చాలా రేర్ కాంబినేషన్ అని కొనియాడారు.

# 'రత్నం' కచ్చితంగా పైసా వసూల్ అవుతుంది



విశాల్, ప్రియా భవానీ శంకర్ హీరో హీరోయిన్లుగా జీ స్టూడియోస్, స్టోన్ బెంచ్ ఫిల్మ్స్ సంయుక్తంగా 'రత్నం' చిత్రాన్ని నిర్మించారు. కార్తికేయన్ సంతానం నిర్మాతగా వ్యవహరించారు. యాక్షన్ డైరెక్టర్ హరి ఈ మూవీకి దర్శకత్వం వహించారు. ఈ మూవీని శ్రీ సిరి సాయి సినిమాస్ బ్యానర్ మీద తెలుగులో సీహెచ్ సతీష్ కుమార్, కే రాజ్ కుమార్ సంయుక్తంగా రిలీజ్ చేస్తున్నారు. ఏప్రిల్ 26న రాబోతోన్న ఈ మూవీ ప్రమోషన్స్‌లో విశాల్ పాల్గొన్నారు. ఈ మేరకు శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో.. విశాల్ మాట్లాడుతూ.. '19 ఏళ్ల నా కెరీర్‌లో మీడియా, ఫ్యాన్స్, అభిమానులు, ప్రేక్షక దేవుళ్లందరూ నాకు ఎంతో సపోర్ట్‌గా నిలిచారు. నరసింహారెడ్డి కాలేజ్‌కు సారీ. అక్కడ ఈవెంట్ పెట్టలేకపోయాం. సక్సెస్ మీట్‌ను అక్కడే నిర్వహిస్తాం. మా డాక్టర్ ఏది చేయొద్దంటే అదే చేస్తుంటాను. వాడు వీడు టైంలో మెల్లకన్ను పెట్టి నటించొద్దని అన్నారు.. కానీ నేను వినలేదు. నా శరీరంలో ఇప్పుడు వంద కుట్లున్నాయి. మా డాక్టర్ అలా చెప్పి చెప్పి విసిగిపోయారు.. నేను ఆయన మాట వినకుండా ఫీట్స్ చేస్తూనే ఉన్నాను. నన్ను నమ్మి డబ్బులు పెట్టేందుకు వచ్చిన నిర్మాత బాగుండాలని ప్రయత్నిస్తున్నాను. హరి గారితో భరణి, పూజ చేశాను. అవి పెద్ద హిట్లు అయ్యాయి. విశాల్ సినిమా ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా రాబోతోంది. సతీష్ గారు ఈ సినిమాను తీసుకున్నందుకు థాంక్స్. అందరికీ ఈ చిత్రంతో లాభాలు రావాలి. ఏప్రిల్ 26న మా మూవీ రాబోతోంది. నేను చివరి నిమిషం వరకు సినిమాను ప్రమోట్ చేస్తాను. అది నా బాధ్యత. మీడియా వల్ల ఈ చిత్రం ఇంత వరకు వచ్చింది. దేవీ శ్రీ ప్రసాద్ మంచి సంగీతం, ఆర్‌ఆర్ ఇచ్చారు. డైలాగ్ రైటర్ రాజేష్ వల్ల ఇది స్ట్రైయిట్ తెలుగు సినిమాలా అనిపిస్తుంది. మాతో కలిసిన ఆదిత్య మ్యూజిక్‌కు థాంక్స్. మా సినిమాకు పని చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. హరి గారి చిత్రంలో హీరో కంటే హీరోయిన్ పాత్రలకు ఎంతో ప్రాముఖ్యత ఉంటుంది. ప్రియా భవానీ శంకర్ కారెక్టర్ ఈ సినిమాకు ప్రాణం. మీరు పెట్టే డబ్బులకు సరిపడా వినోదం ఇస్తాం. కచ్చితంగా పైసా వసూల్ సినిమా అవుతుంది. నేను ఓటు వేశాను. అందరూ ఓటు వేయాలి. కొత్త ఓటర్లు కచ్చితంగా వెళ్లి పోలింగ్‌లో పాల్గొనండి' అని అన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.